# మోసాలకు కొత్త పంథాలు

**పార్ట్ టైం జాబ్.. లైక్ చేస్తే డబ్బులంట..!**

**పార్ట్‌టైం జాబ్ అని నమ్మించి రూ.లక్షల్లో లూటీ**

**నగరంలో కొత్తరకం సైబర్ మోసం**



హైదరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త : సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఆ ఉచ్చులో పడి అమాయకులతు మోసపోతున్నారు. రోజుకో కొత్త రకం మోసంతో నేరగాళ్ల వల వేస్తున్నారు. తక్కువ టైంలో ఎక్కువ డబ్బు సంపాదించొచ్చు అనుకున్నవాళ్ల ఆశల్ని సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా మరొక సైబర్ స్కామ్ తెరమీదకు వచ్చింది. యూట్యూబ్‌లో లైక్ కొడితే చాలు.. ఒక్కో లైక్‌కు రూ.50 ఇస్తామని నమ్మించారు. ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో ఆరుగురు వ్యక్తుల నుంచి దాదాపు రూ.75లక్షలు మేర లూటీ చేశారు. విషయం తెలుసుకున్న బాధితులు మోసపోయామని గ్రహించి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. భరత్‌నగర్‌కు చెందిన ఓ యువకుడికి పార్ట్ టైం జాబ్ ఉందంటూ వాట్సాప్‌లో మెసేజ్ వచ్చింది. ఇంట్లో కూర్చొని పార్ట్ టైం జాబ్ చేస్తూ సంపాదిచొచ్చు అనుకున్న ఆ యువకుడు. తనకు మెసేజ్ వచ్చిన వాట్సాప్ నెంబర్‌కు కాల్ చేసి మాట్లాడాడు. ఉద్యోగం వచ్చే వరకు వాళ్లత పంపించే యూట్యూబ్ వీడియోలకు లైక్స్ కొట్టాలని..ఒక్కో లైక్‌కు రూ.50 ఇస్తామని నమ్మించారు. కొద్ది రోజుల వరకు లైక్‌కు రూ.50 చొప్పున చెల్లిస్తూ వచ్చారు. ఆ తర్వాత మొదలయింది. అసలు కథ..పార్ట్ టైం జాబ్‌లో ఇన్వెస్ట్‌మెంట్ చేయాలంటూ దళలవారీగా రూ.25లక్షలు చెల్లించుకున్నారు. ఆ డబ్బంతా తీసుకొని ఉడాయించారు. ఇలానే బతుకు దెరువు కోసం నగరానికి వచ్చిన ఓ రైతుకు ఇలానే జరిగింది. పార్ట్‌టైంజాబ్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో అతని దగ్గర కూడా రూ.25లక్షలు కాజేశారు. షేక్‌పేట్ వ్యక్తి దగ్గర రూ.9లక్షలు, యూసుఫ్‌గూడవాసి దగ్గర రూ.10 లక్షలు.. ఇలా చాలా మంది దగ్గర మాయ మాటలు చెప్పి డబ్బు తీసుకొని బోర్డు తిప్పిశారు. బాధితుల నుంచి ఫిర్యాదు అందుకున్న సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### కేబుల్ బ్రిడ్జ్‌పై పార్క్ చేస్తే..

# రూ.2వేలు జరిమానా

**నగరంలో కేబుల్ బ్రిడ్జి అందరికీ తెలిసిందే.. ఆ బ్రిడ్జిపై వెళుతుంటే ఆ ఫీలింగ్ వేరు.. ముచ్చటగా ఉంది.. బాగుందని బ్రిడ్జిపై ఆగారా..మీ పర్సు ఖాళీ అయినట్లే.. ఎందుకు అంటారా.. ఇటీవల కాలంలో బ్రిడ్జిపై కార్లు, బైక్స్ ఆపి పొటోలు దిగుతున్నారు. దీనివల్ల ట్రాఫిక్ జాం అవుతుంది. దీన్ని గుర్తించిన పోలీసులు.. ఫైన్స్ వేయటం మొదలుపెట్టారు. ఎంతెంత ఫైన్స్ చేస్తున్నారో తెలిస్తే అమ్మో అంటారు.**



హైదరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త : కేబుల్ బ్రిడ్జిపై మీరు బండి లేదా కారు ఆపినా, పార్క్ చేసినా కనీసం రూ.200 రూపాయల నుంచి గరిష్టంగా 2వేల రూపాయల వరకు విధించనున్నారు. అఈక్కడికక్కడి వసూలు చేయనున్నారు. డబ్బులు లేవంటే చలానా పంపిస్తున్నారు. పగలు మాత్రమే కాదు..ట్రాఫిక్ అస్సులు లేదు కదా అని అర్ధరాత్రి పార్క్ చేసినా ఇవే రూల్స్ అంట. 24 గంటలూ ఇవే నిబంధనలు అమలు చేస్తామని హెచ్చరిస్తున్నారు ట్రాఫిక్ పోలీసులు. రాత్రి పూట ఎవరు ఉంటారులే అని లైట్ తీసుకోవద్దు. బ్రిడ్జిపై నైట్ విజన్ సిసి కెమెరాలను అమర్చారు. ఆటోమేటిక్‌గా కెమెరాల్లో చూసి ఫైన్స్ వచ్చేస్తాయి వరకు. ఇటీవల అర్ధరాత్రులు బ్రిడ్జిపై బర్త్ డే పార్టీలు కూడా చేసుకుంటున్నారు. కేబుల్ బ్రిడ్జి చూడటానికి వచ్చిన వాళ్లంతా బ్రిడ్జిపైనే పార్కింగ్ చేస్తున్నారు. ఆ సమస్యను నివారించేందుకు ట్రాఫిక్ పోలీసులు ఎన్ని సార్లు హెచ్చరించినా లాభం లేకపోయింది. దీంతో ఫైన్స్ విధానాన్ని అమల్లోకి తెచ్చారు పోలీసులు..బీ కేర్ ఫుల్..

### ప్రశాంతంగా ముగిసిన టీఎస్‌సెట్ పరీక్ష

తార్నాక, మార్చి 14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష టీఎస్ సెట్ 2022 తొలి రోజు ప్రశాంతంగా ముగిసింది.ఉదయం ఓ.యూ ప్రాంగణంలోని టీఎస్ సెట్ కార్యాలయంలో ఓ.యూ రిజిస్ట్రార్ ప్రొ.పప్పుల లక్ష్మినారా యణ,ప్రొ.రెడ్యానాయక్, ఉప కులపతి దండెబోయిన రవీందర్ యాదవ్ సెట్‌కు సంబంధించిన కోడ్‌ను విడుదల చేశారు. 30 కేంద్రాల్లో నిర్వహించారు. తొలి రోజు టీఎస్ సెట్ పరీక్షకు ఉదయం 80.2 శాతం, మధ్యాహ్నం సెషన్‌లో 83 శాతం అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సెట్ కన్వీనర్ ప్రొ.సి మురళీకృష్ణ, టీఎస్ సెట్ కోఆర్డినేటర్ ప్రొ.జి.నరేష్ రెడ్డితో పాటు సీనియర్ ప్రొఫెసర్లు, నిర్వాహకులు పాల్గొన్నారు.

### విజయరామారావు మృతికి సంతాపం

సైఫాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి విజయరామారావు మృతి పట్ల లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు, తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సాను భూతి ప్రకటించారు. సిబిఐ డైరెక్టర్‌గా, రాష్ట్ర మంత్రిగా విజయరామారావు ఏనలేని సేవలు అందించారని, నమ్మిన సిద్ధాంతాల కోసం కట్టుబడి పనిచేశారని వారు కొనియాడారు.



# హైదరాబాద్ వార్త

# ఇద్దరు మామూళ్ల బాస్‌ల అవినీతికి షాక్

**అవినీతికి చిరునామా టీఎస్‌ఎస్పీడీసీఎల్ ఎస్‌ఈ, డీఈ కార్యాలయాలు**

**రూ.కోట్లు కురిపిస్తున్న కొత్త కనెక్షన్లు**



హైదరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: టీఎస్ ఎస్పీడీసీఎల్ సికింద్రాబాద్ సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ఎస్‌ఈ) కార్యాలయంతోపాటు బోయిన్‌పల్లి డివిజన్ (డీఈ) కార్యాలయాల్లో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ ఇద్దరు అధికారుల అక్రమాలకు అంతే లేకుండా పోయింది. తమ కింద పనిచేసే ఏడీఈలు, ఏఈలతోపాటు బ్రోకర్లతో అందిన మేరకు దండుకుంటున్నారు. తమ వద్దకు వచ్చే ఏ పనికైనా పెద్ద మొత్తంలో లక్షల రూపాయల మామూళ్ళు ఇవ్వనిదే ఫైళ్ళు కదలడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. సదరు ఇద్దరు అధికారులకు రాజకీయ అండ దండలతోపాటు సీఎండి కార్యాలయం ఉన్నతాధికారుల ఆశీస్సులు పుష్కలంగా ఉండడంతో కొందరు ఏడీఈ లు, ఏఈలతోపాటు బ్రోకర్లతో అక్రమ వసూళ్ళకు ప్పాలడుతూ రూ.కోట్ల మేర అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆయా పనుల మంజూరుకు సంబంధించిన పైళ్ళను సకాలంలో క్లియర్ చేయకుండా తాము అడిగినన్నీ మామూళ్లు ఇచ్చేంత వరకు సదరు అధికారులు క్లియర్ చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్ని అక్రమాలకు పాల్పడినా వారి సీట్లు పదిలంగా ఉండడంతో తమ ఇష్టారాజ్యంగా కార్యాలయాల్లో చక్రం తిప్పుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఆ ఇద్దరు అధికారులు కుమ్ముక్కై పెద్దఎత్తున అక్రమార్జనకు పాల్పడుతూ కోట్ల అక్రమాస్తులు కూడబెడుతున్నా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)దృష్టి సారించడంలేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**ఏడీఈ, ఏఈలతో అక్రమ వసూళ్ళు**

బోయిన్‌పల్లి డివిజన్(డీఈ) కార్యాలయం పరిధిలోని ఏడీఇ, ఏఈ కార్యాలయాల్లో కొందరు అధికారుల అవినీతి, అక్రమాలకు అంతే లేకుండా పోయింది. ఎస్‌ఈ, కార్యాలయం, డీఈ కార్యాలయంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తోన్న ఓ ఇద్దరు అధికారుల అండదండలతో కొందరు ఏడీఇ , ఏఇలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వసూళ్ళ పర్వానికి తెరలేపారు. బహుళ అంతస్తుల నిర్మాణాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు కరెంట్ సరఫరా చేసేందుకు ఏ,ఈ ఏడీఈల తోపాటు ఉన్నతాధికారులకు ముడుపులు ముట్టచెప్పాల్సిందే. ఆక్యూపెన్సీ ధృవపత్రం లేదని చెప్పి అందినంత దండుకుంటున్నారు. అనుమతులు లేకుండా వెలుస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాలు విద్యుత్ అధికారులకు కాసులు కురిపిస్తున్నాయి. కొత్త విద్యుత్ కనెక్షన్లు మొదలు, ప్యానల్‌బోర్డులకు ఎస్టిమేషన్లు, అపార్ట్‌మెంట్లకు విద్యుత్ కనెక్షన్ల మంజూరు ఇలా ప్రతి పనికి రేటు కట్టి మరి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఎవరైనా డబ్బులు ఇవ్వకపోయినా ఉన్నతాధికారులకు చెప్పినా ఏవో సాకులు చెప్పి విద్యుత్ లైన్లపై అదనపు లోడ్ పడుతుందని, చెప్పి తిప్పుకుంటూ కనెక్షన్లలో విపరీతమైన జాప్యం చేస్తున్నారు. రెండు లక్షల నుంచి ఐదు లక్షలకు పైగా అడుగు తు న్నా రని ఫిర్యాదులు ఉన్నాయి. కొత్త ట్రాన్స్‌ఫార్మర్, స్తంభాలు, వైరింగ్ ఖర్చులన్నీ వినియోగదారులే భరించినా కేవలం వాటికి కనెక్షన్ ఇచ్చేందుకు లక్షల్లో గుంజుతున్నారు. వీరి అవినీతిపై సంస్థలోని ఉద్యోగులు, అధికారులే కథలు, కథలుగా చెప్పుకుంటున్నారు. ఏడీఇ, ఏఇ కార్యాలయాల్లో ముడుపులిస్తేనే పనులు అవుతున్నాయి. కొందరు అధికారులు వసూల్ రాజాలుగా మారి నిత్యం లక్షలు తమ జేబుల్లో వేసుకుంటూ కోట్ల మేర అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వినియోగదారులను దోచుకోవడమే తమ విధి అన్నట్లుగా ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని బాహాటంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. చేయి తడిపితే కాని అధికారులు పనులు చేయడంలేదనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. తమ పనులు చేసి పెట్టాలని వెళ్ళిన వారికి డబ్బులు ఇవ్వకుంటే సదరు దస్త్రంలో లేనిపోని కారణాలు చూపిస్తూ అధికారులు పెండింగ్‌లో పెట్టడం సర్వసాధారణంగా మారింది. అదనపు కనెక్షన్ కోసం వెళితే పగలే చుక్కలు చూపిస్తున్నారు. అడిగినంత ఇస్తేనే కనెక్షన్ మజూరు చేస్తున్నారు. లేదంటే సాకులు చెప్పి తిప్పించుకుంటున్నారు.

**సింగిల్ ఫేజ్, త్రీఫేజ్‌ను బట్టి వసూళ్లు..**

సింగిల్ ఫేజ్, త్రీఫేజ్‌ను బట్టి వసూలు చేస్తున్నారు. వివాదస్పద స్థలాల్లోనైతే సరైన పత్రాలు లేవని సాకులు చెబుతూ విచ్చలవిడిగా దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక ఇంట్లో నాలుగుకు మించి విద్యుత్ కనెక్షన్లు తీసుకుంటే ప్యానల్ బోర్డు ఏర్పాటు చేసుకోవాలి. ఇలాంటి కనెక్షన్లు వస్తేఅక్రమార్కుల పంట పండినట్లే. అక్రమ నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్లు, ప్యానల్ బోర్డులు ఇచ్చేందుకు భారీగా వసూళ్ళు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఏఈ, ఏడీఈ, డీఈ స్థాయి అధికారుల వరకు కొందరు ఉన్నతాధికారుల అండదండలతో అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

# నిమిషం ఆలస్యమైనా నోఎంట్రీ

**నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు**

**ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12వరకు ఎగ్జామ్**

**పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్, సిట్టింగ్‌స్కాడ్‌ల ఏర్పాటు**

**గ్రేటర్‌లో పరీక్ష రాయనున్న 4,17,740మంది ఇంటర్ విద్యార్థులు**



హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్దమైంది. నేటినుంచి పరీక్షలకు ప్రారంభం కానున్నాయి. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు. గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి,మేడ్చల్‌జిల్లాల పరిధిలో 4,17,740మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 2,19,790మంది ప్రథమ, 1,97,950మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఉన్నారు. సుమారు 548 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి ఛీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులను నియమించారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లోని పరీక్షా కేంద్రాలకు మాత్రం అదనపు డిపార్ట్‌మెంట్ అధికారులను నియమించారు. పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్, సిట్టింగ్ స్కాడ్‌లను ఏర్పాటు చేశారు. మరోవైపు జిల్లా స్థాయి కమిటీ (డిఈసీ)తోపాటు హైపవర్ కమిటీ సభ్యులు సైతం ఆకస్మికంగా కేంద్రాలను సందర్శించేలా చర్యలు చేపట్టారు. నిఘా నేత్రాల నడుమ పరీక్ష నిర్వాహణ కొనసాగనుంది. పరీక్షలు ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు మధ్యాహ్నం జరగనున్నాయి. అలాగే పరీక్షాకేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం, మెడికల్ కిట్స్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

**అరగంట ముందుగా చేరుకుంటే మేలు..** పరీక్షా సమయం కంటే ముందుగానే సెంటర్లకు చేరుకోవాలని బోర్డు అధికారులు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. చివరి నిమిషంలో టెన్షన్ పడకుండా.. అరగంట ముందుగా పరీక్షా చేంద్రానికి చేరుకునేలా ఏర్పాటు చేసుకోవాలని.. దీనివల్ల ఒత్తిడి నుంచి బయటపడొచ్చని సూచిస్తున్నారు. నిర్ణీత సమయం కంటే ఒక్కనిమిషం ఆలస్యమైనా ఎగ్జామ్‌కు అనుమతించమని అధికారులు తెలుపుతున్నారు. ఆయా పరీక్షా కేంద్రాలు ఉన్న ప్రాంతాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు.

**ప్రత్యేక కంట్రోల్ రూమ్..** ఇంటర్ పరీక్షల నేపథ్యంలో అధికారులు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. పరీక్షలకు సంబంధించిన ఏమైన ఇబ్బందులు ఉంటే 040-24601010 లేదా 040-24655027 నంబర్లకు ఫోన్ చేయవచ్చు. జిల్లాల వారిగా మినీ కంట్రోల్‌రూమ్ కూడా ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టెలీమానస హైల్ప్‌లైన్ నంబర్ 14416ను ఏర్పాటు చేశారు.

### టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నపత్రాల లీకేజీపై మండిపడ్డ బహుజన విద్యార్థి సంఘాల నేతలు



ఆర్ట్స్‌కాలేజ్ ఎదుట ఆందోళన చేస్తున్న బహుజన విద్యార్థి సంఘాల నేతలు

తార్నాక, మార్చి 14 ప్రభాతవార్త: ఓ.యూలో బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం టిఎస్‌పీఎస్‌సీలో ప్రశ్న పత్రాల లీకేజీకి నిరసిస్తూ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో నిరుద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల సంజయ్, జాక్ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి, పులగంటి వేణుగోపాల్, అంబేద్కర్ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ పై హైకోర్టు జడ్జి చేత విచారణ జరిపించాలని దీనికి సీఎం కేసీఆర్ భాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. నిరుద్యోగులు లక్షల రూపాలయల పెట్టి కోచింగ్‌కు వెళ్లి ఉద్యోగాల కోసం ప్రిపరేషన్ అవుతుంటే ఇలా అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రశ్నపత్రం లీకేజీ అవుతుండగం సిగ్గు చేటన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి ప్రశ్నపత్రాలు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ప్రశ్నపత్రాల లీకేజీకి ప్రభుత్వమే భాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రవీందర్ నాయక్, శతర్ నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### సాలార్‌జంగ్ మ్యూజియంలో ఆర్ట్ ఆఫ్ ది హార్ట్ ప్రత్యేక ఎగ్జిబిషన్



ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఎమ్మెల్సీ సురభివాణి

చార్మినార్, మార్చి 14 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని సాలర్‌జంగ్ మ్యూజియం,హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ, తెలంగాణ ఆర్టిస్ట్ ఫోరంల సంయుక్త ఆధ్వర్యంలో సాలార్‌జంగ్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఆర్ట్ ఆఫ్ ది హార్ట్ ఎగ్జిబిషన్‌ను మంగళవారం సాయంత్రం ఎమ్మెల్సీ, వెంకటేశ్వర ఫైన్ ఆర్ట్ కళాశాల ఫౌండర్ సురభి వాణిదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్సీ సురభి వాణిదేవి మాట్లాడుతూ సాలార్‌జంగ్ మ్యూజియం లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఎంతో అద్భుతంగా ఉందని తెలిపారు. ప్రకృతితో పోటీ పడి చిత్రకారులు చిత్రాలు వేయాలని,మహిళలు అన్ని రంగాలలోను పాల్గొంటున్నారని తెలిపారు.మహిళా చిత్ర కారులు కోసం సాలార్‌జంగ్ మ్యూజియంలో గ్యాలరీని ఏర్పాటు చేయాలని ఆమె సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్‌ను కోరారు. కాగా మహిళా చిత్ర కారులు రూపొం దించిన దాదాపు 140 అరుదైన చిత్రాలను ఈ ప్రత్యేక ఆర్ట్ ఎగ్జి బిషన్‌లో ఏర్పాటు చేశారు. బోనాలు, గ్రామీణ వాతావ రణం, శివాబిషేకం, గణపతి, లక్ష్మీ దేవి,పాత కాలం నాటి తిరగలి తిప్పుతున్న మహిళ,పిల్లలను చెంకలకు ఎత్తుకుని ఉన్న మహిళ, వీణతో పాటు వివిధ రకాల ఎంతో అద్భుతమైన చిత్రాలు ప్రదర్శనలో ఉన్నాయి.ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన ఆర్ట్ ఎగ్జిబిషన్ మార్చి నెల 31వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో సిఐఎస్‌ఎఫ్ ,డిఐజి ఆర్.శ్యామల,జెఎన్ ఎఫ్‌ఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్.ఎన్.కవిత దర్యాని రావు,సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ డాక్టర్. ఎ.నాగేందర్ రెడ్డి,ఇంటాక్ హైదరాబాద్ అధ్యక్షులు అనురాధ రెడ్డి,మ్యూజియం అధికారులు కుసుం,నాయక్, వీరందర్, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ,తెలంగాణ ఆర్టిస్ట్ ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.







### టిఎస్‌పిఎస్సీ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి

**బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్**

హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన వివిధ పోటీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు ముందుగానే లీకైన విధానంతో రాష్ట్రంలోని లక్షలాదిమంది విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఈనేపథ్యంలో నిజ,నిజాలను నిష్పక్షపాతంగా తేల్చడానికి ప్రస్తుత హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టింపులు పంతాలకు పోకుండా వాస్తవాలను సమాజం ముందుంచాలన్నారు. ఈలీకేజీ వ్యవహారంలో ప్రవీణ్‌వెనకాల ఎవరున్నారో.. ఎప్పటినుంచి నడుస్తుందో.. ఎన్నికోట్ల లావాదేవీలు జరిగాయో దీంట్లో ఎవరెవరు ఉన్నారో విచారణ చేసి నిగ్గు తేల్చాలన్నారు. లేకుంటే టిఎస్‌పిఎస్సీ పై ప్రజలను నమ్మకాన్ని కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఈసమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, కనకాల శ్యాంకురుమ, గొడుగు మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే రూ.లు.500లకు గ్యాస్ సిలిండర్: కొలను హనుమంతరెడ్డి

కుత్బుల్లాపూర్, మార్చి 14 ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే రూ.లు. 500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలుచేసేందుకు సిద్దమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి కొలను మనుమంతరెడ్డి ప్రకటించారు. మంగళవారం చింతల్ డివిజన్‌లోని షాపూర్‌నగర్ వాటర్ ట్యాంక్, న్యూ ఎన్‌ఎల్‌బి నగర్(ఎ), న్యూ ఎన్‌ఎల్‌బి నగర్ (బి), వివేకానందనగర్, ఎస్‌పి కాలనీ తదితర ప్రాంతాలలో హథ్‌సే హీథ్‌జోడో అభియాన్ యాత్ర నిర్వహిం చారు. ఈసందర్భంగా స్థానిక నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు అవిజె జేమ్స్, పం దరీరావు, నారాయణరెడ్డి, నాగరాజు, బాలు, హనుమంత్, బాలు, చల్మారెడ్డి, వార్డు సభ్యులు గణేష్, ఎం.డి. అమ్జద్, ఎం.డి.నయిమ్, నిజాంపేట్ నాయకులు దీపక్, రాహుల్, గురుమూర్తి, శివ, మహిళా నాయకులు లళిత, కుమారి, ప్రసన్న, సుజాత, యాదమ్మ, కౌసల్య, రజిత, సరితలతో పాటు పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు హథ్‌సే హీథ్‌జోడో అభియాన్ యాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కొలను హనుమంతరెడ్డి మాట్లాడుతూ బిజెపి, బిఆర్‌ఎస్ నాయకుల ధ్వంద వైఖరితో ప్రజల్ని మోసగిస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ పార్టీని అధికమెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, రైతులకు వడ్డీలేని రుణాలు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలవుతాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దమ్మాని శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న నటి రీతువర్మ

## రైల్వే కాంట్రక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఈటెల రాజేందర్

కంటోన్మెంట్, మార్చి 14 ప్రభాతవార్త: రైల్వే కాంట్రాక్టర్ల సమస్యలను రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ తెలిపారు. సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన ఇండియన్ రైల్వే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ అసోసియేషన్, దక్షిణ మధ్య రైల్వే జోనల్ కమిటీ 6వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌లో కాంట్రాక్టర్ల కృషి ఎంతో ఉందన్నారు. నిరంతరం రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అదే విధంగా నాణ్యత ప్రమాణాలు కూడా పాటించాలన్నారు. రైల్వే కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను భారత ప్రధాని నరేంద్ర మోడి రైల్వే మంత్రిత్వ శాఖల దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఐఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.రాధా క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి కె.సురేందర్ రావ్‌లు మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కష్టసమయాల్లో అసోసియేషన్ తోటి కాంట్రాక్టర్లను, పని చేసే కార్మికులను ఆర్థికంగా సహాయ సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చాడ సురేశ్ రెడ్డి, ఉపాధ్యక్షులు అప్సర్ రియాజ్, ఆనంద్‌రావ్, ఎల్.ఎన్.రెడ్డి, అంజనేయులు, కోశాధికారి, పి.వి.జి.ఎన్.రెడ్డి, జోనల్ హైదరాబాద్, విజయ వాడ, గుంతకల్, నాందేడ్ డివిజన్లలో పనిచేస్తున్న 150 మంది కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



ఈటెల రాజేందర్‌ను అభినందిస్తున్న రైల్వే కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కమిటీ ప్రతినిధులు రాధా క్రిష్ణ,సురేందర్ రావ్ తదితరులు

## క్రీడాకారులను తగిన ప్రోత్సాహం

**డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**

సికింద్రాబాద్, మార్చి 14 ప్రభాతవార్త : కొరియాలో ఏప్రిల్ రెండో తేది నుంచి జరిగే ఆసియా కప్ మహిళా సాఫ్ట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు సికింద్రాబాద్‌లోని సీతాఫల్‌మండికి చెందిన చేపుర్వ ప్రవళిక ఎంపికైంది. భారత దేశ జట్టులో స్థానం సాధించిన ఆమెను డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ మంగళవారం సికింద్రాబాద్‌లోని తన నివాసంలో అభినందించారు. ఔత్సాహిక క్రీడాకారులను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, తన వ్యక్తిగతంగా కూడా సికింద్రాబాద్ నుంచి వివిధ క్రీడాంశాల్లో పాల్గొనే వారిని ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు. కొరియాలో పోటీల్లో పాల్గొనే భారత జాతీయ జట్టుకు తెలంగాణ రాష్ట్రం పక్షాన ఏకైక క్రీడాకారిని ప్రవళిక మహారాష్ట్రలోని యావత్ మాల్‌లో ఇండియన్ కోచింగ్ శివిరంలో పాల్గొనేందుకు తరలివెళ్లనుంది. కొరియాలో ఆసియా కప్‌లో మనజట్టు రాణించాలని పద్మారావుగౌడ్ ఆకాంక్షించారు.

## గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

కంటోన్మెంట్, మార్చి 14 ప్రభాతవార్త: తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల ఆధ్వర్యంలో 5వ తరగతిలో చేరేందుకు ఈ నెల 16వ తేదీలోపల ప్రవేపరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని మహేంద్రహిల్స్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి.వినోలా తెలిపారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ 2023-4 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో చేరేందుకు వచ్చే ఏప్రిల్ 23న 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు. అనసక్తి గల 4వ తరగతి బాలబాలికలు మాత్రమే దరఖాస్తులు చేసుకోవడానికి అర్హత ఉందన్నారు. పుట్టిన తేదీ, స్టడి సర్టిఫికెట్, కులం,ఆదాయం వంటి ధృవపత్రాలు తీసుకొని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశపరీక్ష ఫీజు 100 రూపాయలు ఉంటుందన్నారు.

## లాలాపేట్ విజయ డెయిరీలో కార్మికుల కోసం కంటి వెలుగు



**విజయ డెయిరీలో కంటి వెలుగు సెంటర్‌లో డిప్యూటీ మేయర్, ఎండీ అదర్ సిన్హ, చైర్మన్ సోమ భరత్‌కుమార్**

తార్నాక, మార్చి 14 ప్రభాతవార్త: లాలాపేట్‌లోని విజయ డెయిరీలో నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, విజయ డెయిరీ ఎండి అదర్‌సిన్హ, చైర్మన్ సోమ భరత్ కుమార్. బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కార్మికుల సంక్షేమం కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. కంటి వెలుగు ద్వార ఎంతో మందికి మేలు జరిగిందన్నారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా విజయ డెయిరీ పనిచేస్తుందని చైర్మన్ సోమ భరత్‌కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ జీఎంలు కమేష్, మల్లయ్య, మల్లికార్జున్, విజయ డెయిరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా. రాజ్యలక్ష్మి, కార్మిక సంఘం నాయకులు విజయ్ కుమార్, యాదగిరి, వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణతో పాటు లాలాపేట్ హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కామన్ రిక్రూట్ మెంట్ బోర్డు బిల్లును వెంటనే అమోదం తెలపాలి



**అరెస్ట్ చేసిన విద్యార్థి నాయకులతో బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్**

బేగంబజార్,మార్చి 14 ప్రభాతవార్త: యూనివర్సిటి కామన్ రిక్రూట్ మెంట్ బోర్డు బిల్లును వెంటనే అమోదం తెలుపా లని కోరుతూ రాజ్‌భవన్‌ను ముట్టడించిన బిఆర్ఎస్‌వి విద్యార్థులను పోలీసులు అరెస్ట్‌చేసి గోషామహల్ పోలీస్ స్టేడియానికి తరలించారు. విషయం తెలుసుకున్న గోషా మహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గవర్నర్ తమిళసైవెంటనే కామన్ రిక్రూట్‌మెంట్‌బోర్డు బిల్లును వెంటనే అమోదిం చాలని కోరారు.

## నవరస గాయనీ విజయలక్ష్మి

**ఘంటసాల పురస్కారంతో ఘన సన్మానం**

చిక్కడపల్లి, మార్చి 14 ప్రభాతవార్త: పాటపాడే వారు సాధారణంగా అభినయం చేయరు కానీ అభినయంచేస్తూ పాటను ఆలపించే నవరస గాయనీ విజయలక్ష్మి అని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ప్రశంసలజల్లుకురిపించారు. అర్చన కల్చరల్ అసోసియేషన్ రజతోత్సవాల సందర్భంగా ప్రముఖ గాయనీ సింగింగ్ స్టార్ విజయలక్ష్మికి 'ఘంటసాల పురస్కారం' ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత, ప్రముఖ గాయకుడు అర్చన వెంకటేశ్వరరావు, గాయనీ సిహెచ్.లలిత ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వకుళాభరణం కృష్ణమోహన్‌రావు పురస్కారాన్ని అందించి ప్రసంగించారు. వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, కిన్నెర సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, బహుభాషా కవి వి.హరిశ్రీనివాస్, ఎస్వీ.రామారావు, రఘునాథ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కె.రవీందర్‌రెడ్డి, నంది అవార్డుగ్రహీతలు, సినీ నేపథ్య గాయకులు వినోద్‌బాబు, దివాకర్ల సురేఖామూర్తి, గాయనీ శశికళాస్వామి, శేఖరుడు, విఆర్‌కె.ఫణి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్చన వెంకటేశ్వరరావవు నిర్వహణలో 'ఘంటసాల గానలహరి' పేరుతో గాయనీ గాయకులు అఖిల, లలితారావు, జయశ్రీ, ఇందునయన, శైలజ, శ్యామకృష్ణ, డాక్టర్ టివి.రావు, పి.శేఖర్, శేఖరుడు, విఆర్‌కె.ఫణి,డి.నాగరాజు, శివకుమార్, ఎస్.నాయుడు, కె.కృష్ణకుమార్ కార్యక్రమం అనంతరం సింగింగ్ స్టార్ విజయలక్ష్మి నిర్వహణలో 'గానలహరి' ఉర్రూతలూగించింది. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా విఎస్ఎస్.శేఖరుడు వ్యవహరించారు.

## నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపే కంటివెలుగు

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్**



**అద్దాలను పంపిణీ చేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్**

చిక్కడపల్లి, మార్చి 14 ప్రభాతవార్త: నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమం కంటివెలుగు అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బాగ్ లింగంపల్లిలోని నైబర్‌హుడ్ కమ్యునిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత ముఠా జైసింహా, నైబర్‌హుడ్ కమిటీ అధ్యక్షుడు సిరిగిరి కిరణ్, బిఆర్ఎస్ నేతలు ఆర్.జయదేవ్, దామోదర్‌రెడ్డి, మోజెస్, అయిలినేని కిషన్‌రావు, ముచ్చకుర్తి ప్రభాకర్, ఎర్రం శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఠాగోపాల్ మాట్లాడుతూ తెలంగాణలో అంధత్వానికి గురైన లేదా కంటి సమస్య ఉన్న ప్రతి ఒక్కరికి, అత్యున్నత స్థాయి, నాణ్యత కలిగి ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడమే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కంటి సమస్య ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరే విధంగా ఈ కార్యక్రమం అని, అర్హులు ఉచిత కంటి పరీక్షా శిబిరానికి తప్పక చేర్చడం మనందరి కర్తవ్యమన్నారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ఎసిపి శంకర్‌రాజు**

చిక్కడపల్లి, మార్చి 14 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్సిటీట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజు అన్నరు. ప్రమాదాలను నిరోధించడంలో యువత ప్రముఖ పాత్రపోషించాలని ఆయన సూచించారు. మంగళవారం రామ్‌నగర్‌లో సన్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించిచి శంకర్‌రాజు ప్రసంగించారు. విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ట్రాఫిక్ సమస్యలకు చెక్‌పెట్టవచ్చని, తద్వారా ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే భవిష్యత్తు అంధకారమే అవుతుందని, వారికి లభించే ఉద్యోగవకాశాలపై కూడా తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా డ్రైవ్ చేస్తున్నారని, ఇది చాలా ప్రమాదం అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో విద్యార్థులు ముందుండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని, ఇతరులు పాటించే విధంగా చేయాలని, ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు తీసుకోవాలని కోరారు. ఆపరేషన్ రోప్, కొత్తగా వచ్చిన మోటార్ వెహికిల్ యాక్ట్-2019లో వచ్చిన మార్పులు చేర్పులు, వివిధ రోడ్ గుర్తులు తదితర అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ సత్యప్రభ, క్యాంపస్ ప్రిన్సిపాల్ రవికుమార్, టిటిఐ పోలీసు సిబ్బంది మజీద్‌ఖాన్, పద్మావతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫంక్షన్‌హాల్స్ యజమానులతో పోలీసు అధికారుల సమావేశం



**ఫంక్షన్‌హాల్ యజమానులతో చర్చిస్తున్న ఏసీపీ రామలింగరాజు**

పేట్‌బషీరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫంక్షన్‌హాల్స్ యజమానులు, మేనేజర్లతో పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ రామలింగరాజు మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ ఫంక్షన్‌హాల్స్ ప్రాంగణంలో డ్రోన్లను ఎగురవేయరాదని, నిబంధనలకు లోబడి సౌండ్ సిస్టమ్స్, డీజే వంటి వాటిని ఇతరులకు ఇబ్బందులు కలగకుండా అరికట్టాలన్నారు. అదే విధంగా విందులో మద్యాన్ని వినియోగించుకోవాలంటే తప్పనిసరిగా ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌నుంచి అనుమతి పొందాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విందులో మద్యం అనుమతి తీసుకున్నవారుఎలాంటి ఘర్షణలకు పాల్పడకుండా ప్రైవేటు సెక్యూరిటీని ఏర్పాటు చేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఫంక్షన్‌హాల్ యజమానులకు సూచించారు. ఫంక్షన్‌హాల్స్‌లో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను అనుమతించకూడదని, సీసీ కెమెరాలను వీలైనన్ని ఏర్పాటు చేసుకొని వాటిని ఎప్పటికప్పుడు సరిచూసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రశాంత్,ఎస్‌హెచ్‌ఓలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## రాధాకృష్ణ ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



జీడిమెట్ల, మార్చి 14 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి దేవేందర్‌నగర్‌లోని శ్రీరాధకృష్ణ ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకల్లో మంగళవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ బొంగునూరి ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్‌యాదవ్, సుభాష్‌నగర్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, మార్చి14 ప్రభాతవార్త: 33/11కేవీ నిజాంపేట్ సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా బుధవారం 11కేవీ నిజాంపేట్, శ్రీనివా స్ కాలనీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ ఉండదని విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. నిజాంపేట్ ఫీడర్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు, హెరిటేజ్ లేన్, పాలంపల్లి విల్లాస్ తదితర ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, శ్రీనివాస్ కాలనీ ఫీడర్ పరిధిలోని శ్రీనివాస్ హౌజింగ సొసైటీ,బాలాజీ మెడోస్,కేటీఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండదు. కావున వినియోగదారులు గమనించి సహకారించాలని విద్యుత్ అధికారులు కోరారు.

## ఆనంద్‌కుమార్‌గౌడ్‌కు పరామర్శ



**బిఆర్ఎస్ నాంపల్లి ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న ప్రభుత్వ విఫ్ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు**

బేగంబజార్,మార్చి 14 ప్రభాతవార్త: నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ సతీమణి అనుపమ గౌడ్ ఆకాల మరణం చెందిన విషయం తెలిసిందే.మంగళవారం ఆనంద్‌గౌడ్ సతీమణి మరణ వార్తను తెలుసుకున్న ప్రభుత్వ విఫ్ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు నాంపల్లిలోని ఆనంద్‌కుమార్‌గౌడ్ నివాసానికి చేరుకుని అనుపమగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను ఓదార్చి ఎస్. ఎం.ప్రభాకర్‌రావు ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఈ నెల 19న కంటోన్మెంట్ బిఆర్ఎస్ సమావేశం : మంత్రి తలసాని



**కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులతో సమావేశమైన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు**

అడ్డగుట్ట, మార్చి 14 ప్రభాతవార్త: వచ్చే బోర్డు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 19వ తేదీన కంటోన్మెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర పశు సంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తెలు లాస్య నందిత, నివేదిత, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, బోయిన్‌పల్లి మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్‌లతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి, పార్టీని మరింత బలోపేతం చేయడానికి, వచ్చే కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఏసీఎస్ నగర్‌లో అక్రమ నిర్మాణాలు తొలగించిన రెవెన్యూ అధికారులు

**స్థానిక నాయకులపై, అధికారులపై మండిపడ్డ బాధితులు**



**ఆజాద్ చంద్రశేఖర్ నగర్‌లో అక్రమ కట్టడాలను తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు**

అడ్డగుట్ట, మార్చి 14 ప్రభాత వార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని ఆజాద్ చంద్రశేఖర్ నగర్ ప్రధాన రోడ్డు మార్గంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించే లే అవుట్‌లో అడ్డు ఉన్న 8 గుడిసెలను మంగళవారం మారేడ్‌పల్లి తహశీల్దార్ కె.మాధవి రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు. సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న తమ ఇండ్లను అకారణంగా కూల్చివేయడం సరైంది కాదని బాధితులు కొందరు రెవెన్యూ,పోలీస్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్తీలో నాయకులుగా చెలామని అవుతున్నవారికి 4 నుంచి 5 వరకు ఇండ్లు ఉన్నాయని ఆరోపించారు. స్థానికంగా నివాసం ఉంటున్న నిజమైన లబ్దిదారులకు జె.ఎన్.ఎన్.యు. ఆర్.ఎం, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు రాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శివకుమార్, ఆర్ఐలు రాధిక, మల్లేశ్వర్ రెడ్డి, సింగ్‌లతో పాటు తుకారాంగేట్ పోలీసులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఆర్ఐటీఎం కళాశాలలో ఘనంగా ముగిసిన సాంకేతిక సదస్సు



**విద్యార్థినికి సర్టిఫికెట్ అందజేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి**

దుండిగల్, మార్చి14 ప్రభాతవార్త: మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, ఫార్మసీ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్ వెలారన్ 2023 మంగళవారంతో ముగిసింది. ఈ ఫెస్ట్‌లో పాల్గొన్న వివిధ కళాశాలల విద్యార్థులు తమ పరిజ్ఞానంతో వివిధ రకాల సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయి సాంకేతిక సదస్సులను నిర్వహించడం ద్వారా విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీయడాని కి, భవిష్యత్తులో మరెన్నో నూతన ఆవిష్కరణల రూపకల్పనకు దోహదపడతాయన్నారు. ఈ సాంకేతిక సదస్సులో కోడింగ్, డీకోడింగ్, పోస్టర్ ప్రజంటేషన్, షార్ట్‌ఫిల్మ్ కంటెస్ట్, ఎలక్ట్రిక్, బ్యాటరీ వాహనాల తయారీ, ముఖ్యంగా రోబోల తయారీ వాటి ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రన్సిపల్ డా.కేతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,డా.అర్ణబ్‌మాలిక్,చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, డా. శ్రేయారెడ్డి, ఫౌండర్, సెక్రెటరీ మర్రి రాజశేఖర్‌రెడ్డి, డా.వినోద్, డా.బాచు శ్రీనివాస్, డా.అమర్నాథ్, డా.వీరయ్య,విజయసింహ, హేమలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'నువ్వే ఒక సైన్యం పాట' ఎంతో గొప్పగా ఉంది

**తెలంగాణ పరాట్యక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా**

చిక్కడపల్లి, మార్చి 14 ప్రభాతవార్త: 'నువ్వే ఒక సైన్యం పాట' ఎంతో అద్భుతంగా ఉందని తెలంగాణ పరాట్యక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. గాయకుడు వెంకటేశ్ పుప్పల, సుమంత్ బొర్రా ఎంతో గొప్పగా ఆలపించారని అన్నారు. యువ దర్శకుడు తల్లాడ సాయికృష్ణ దర్శకత్వంలో వచ్చిన అచీవర్స్ చిత్రంకు వెంకటేశ్ సంగీతాన్ని అందించారని, శ్రీకాంత్ సాహిత్యం ఎంతో గొప్పగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల పల్లి రామసత్యనారాయణ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టీకా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక శిబిరం

హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త: వ్యక్తి ఆరోగ్యసంరక్షణలో టీకాలు కీలకపాత్ర పోషిస్తాయి అనడంలో సందేహం లేదు. ఎన్నోరకాలైన వైరస్ ద్వారా సంక్రమించే వ్యాధులు రాకుండా టీకాలు అడ్డుకట్టవేస్తాయి. ప్రాణాంతకమైన మహమ్మారిల భారినుంచి టీకాలు మనిషిని రక్షించి వాటిపై పోరాడడంలో సహాయం చేస్తాయి. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన టీకాలపై అవగాహన కల్పించడానికి భారత దేశవ్యాప్తంగా ప్రతిఏటా మార్చి 16న తారీఖున జాతీయ టీకా దినంగా కేంద్రప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈసందర్భంగా అప్పుడే పుట్టిన శిశువు నుంచి పెద్దవారు తీసుకోవాల్సిన పలురకాలైన టీకాలపై ప్రత్యేక అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఈనేపథ్యంలో ఈనెల 15నుంచి 18వరకు ప్రత్యేక టీకా శిభిరం ఏర్పాటు చేస్తున్నట్లు గాలెన్ వైద్యులు తెలిపారు. మియాపూర్‌లో జరిగే ఈశిభిరానికి సీనియర్ వైద్యులు డా.రామకృష్ణ, నేతృత్వంలో చిన్నపిల్లల వైద్యనిపుణులు డా.భాస్కర్, డా.శ్రీనివాస్ ల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నామన్నారు. టీకాలనుపొందాలనుకునే వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థులు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**బాలికల హాస్టల్‌లో ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎల్లారెడ్డి**

సైఫాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: విద్యార్థులు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సఫలా ఆర్గానిక్స్ సిఇఓ డా.పైడి ఎల్లారెడ్డి సూచించారు. తాను ఒక చిన్న గ్రామంలో జన్మించి జపాన్ రాజధాని టోక్యోలో ఒక సంస్థను నడిపేస్థాయికి ఎదిగానని, తాను పడ్డ కష్టానికి ఫలితం దక్కిందన్నారు. విద్యార్థులు కూడా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలో ముందుకు సాగాలని సూచించారు. మంగళవారం నిజాం కళాశాలలో కొత్తగా ఏర్పాటు చేసిన బాలికల హాస్టల్‌లో మూడు లక్షల రూపాయల ఖర్చుతో ఆర్.ఓ.వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. దీనిని ప్రారంభించిన అనంతరం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన సదస్సులో ఎల్లారెడ్డి మాట్లాడారు. బాలికలకు స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యంగా తమ సంస్థ ఆధ్వర్యంలో ఈ ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం ఎస్ఐ గడ్డం మల్లేష్, నిజాం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ భీమానాయక్, వైస్-ప్రిన్సిపల్ ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి విజయరామారావు మృతదేహానికి నివాళులు

చిక్కడపల్లి, మార్చి 14 ప్రభాతవార్త: తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన మాజీ మంత్రి, పూర్వ సీబీఐ డైరెక్టర్ కె.విజయరామారావు మృతదేహాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మంగళవారం సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఉదయం విజయరామారావు నివాసానికి చేరుకున్న ముఠాగోపాల్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, బిఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్, నేతలు మారిశెట్టి నర్సింగరావు తదితరులున్నారు.

# కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్**



**ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులు**

సైఫాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సకల కళలను ఆదరిస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ చెప్పారు. మంగళవారం ఎల్‌బి స్టేడియంలో నటరాజ్ అకాడమీ, మాంగళ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'కెసిఆర్ ఉండగా, ప్రతి రోజు కళా పండుగే' అనే నినాదంతో జానపద కళాకారుల మహార్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కళలను, కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదరిస్తున్నదని ముఖ్యంగా జానపద కళలు కనుమరుగు కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలోని యాదగిరిగుట్ట, వేములవాడ, ధర్మపురి, కొండగట్టు, కొమురవెల్లి వంటి ప్రదాన ఆలయాల్లో సాయంత్రం పూట భక్తుల కోసం కళా రూపాలను ప్రదర్శించేందుకు జానపద కళాకారులకు అవకాశం కల్పించే ఒదుకు చర్యలు తీసుకుంటున్నామని వినోద్‌కుమార్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కళాకారులు చేసిన పాత్ర మరువలేనిదని కళాకారులను అదుకునేందుకు సాంస్కృతిక సారధి సంస్థ ద్వారా కెసిఆర్ కొంత మంది కళాకారులకు ఉపాధి కల్పించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటి ఛైర్మన్ డా.అంజనేయగౌడ్, ర్యాలీ నిర్వహికులు బత్తిని కీర్తిలతాగౌడ్, గిరి, శరత్‌చంద్ర, గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శన రవీంద్రభారతి వరకు కొనసాగింది.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే



**లబ్దిదారులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న దృశ్యం**

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 14 ప్రభాత వార్త : బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లిలో జరిగిన కార్యక్రమంలో మంగళవారం ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆసుపత్రులో చికిత్స పొందుతున్న లబ్దిదారుల కుటుంబాల సభ్యులకు అందజేశారు. అత్తాపూర్ డివిజన్‌తో పాటు హైదర్‌గూడకు చెందిన శ్యామ్‌కు 28 వేల రూపాయలు,షహజా ఫాతిమాకు 60 వేల రూపాయలు,రెహాన్ బేగంకు 16500 రూపాయలు,జహంగీర్‌కు 28 వేలు రూపాయలు,నారాయణకు 60 వేలు రూపాయలు,జ్యోతికి 60 వేల రూపాయల చెక్కులను స్థానిక బిఆర్ఎస్ నాయకులు నరేందర్‌రావు, నయింతో కలిసి ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య,ఆరోగ్య రంగాలలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## గజల్ కవి నోరి రఘురామమూర్తి రచనల ఆవిష్కరణ

చిక్కడపల్లి, మార్చి 14 ప్రభాతవార్త: కల్యాణి కల్చరల్ అసోసియేషన్ నిర్వహణలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో ప్రముఖ గజల్ కవి నోరి రఘురామమూర్తి రచించిన 'మతిమరుపు మనుషులు, అవయవాల ఆత్మఘోష, వ్యాససంపుటి, సింపుల్ శుభాషితాలు, సేకరణ సంపుటి ఆవిష్కరణ సభ కళారత్న, ప్రముఖ కవి బిక్కికృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మైన్స్ విభాగం పూర్వ డైరెక్టర్, మహర్షి వాల్మీకి సేవా సంస్థ గౌరవ అధ్యక్షుడు, ప్రముఖ కవి వీడీ.రాజగోపాల్ హాజరై పుస్తకాలను ఆవిష్కరించి ప్రసంగించారు. వేదికపై రఘురామమూర్తి తన సంపుటిలను సినీనిర్మాత రామసత్యనారాయణకు రచయిత కృష్ణారెడ్డికి అంకితమిచ్చారు. మంజుల సూర్య సంపుటిలను సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయితలు రాజావాసీరెడ్డి మల్లీశ్వరి, వెంకట హేమల్యాణి పాల్గొన్నారు. తాటికొండ కళ నిర్వహనలో కవిసమ్మేళనం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి

**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు**

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 14 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నదని,ఇది ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు బిజెపిపై బురద జల్లే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.బిజెపిపై చేస్తున్న తప్పుడు ప్రచారాలు మీద మహేశ్వరం నియోజకవర్గం బిజెవైఎం తల పెట్టిన బహిరంగ చర్చకు కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి వెళ్ల వలసి ఉండగా పోలీసులు మంగళవారం కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిని హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్రం ఇస్తున్న నిధులతోనే అభివృద్ధి జరుగుతున్న విషయం ప్రజలకు అర్థం అయ్యిందని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయకుండ ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఆయన తెలిపారు.రానున్న ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పనున్నారని ఆయన తెలియ జేశారు.

## ఈడీ విచారణ ఎమ్మెల్సీ కవితపై కాదు..

చిక్కడపల్లి, మార్చి 14ప్రభాతవార్త: ఈడీ విచారణ ఎమ్మెల్సీ కవితపై కాదని, తెలంగాణపై దాడిగా ప్రజలు చూస్తున్నారని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ అన్నారు. తెలంగాణ సంస్కృతి ఖ్యాతిని ఖండాంతరాలు దాటించిన ఘనత కవితది అని అన్నారు. దేశంలో ప్రస్తుం ఎమర్జెన్సీ కంటే ఘోరమైన పరిస్థితి ఉందన్నారు.

## 2025 నాటికి టిబి రహిత దేశంగా మార్చడమే లక్ష్యం



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య ఉద్యోగులు, ప్రజలు

హైదరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమం లో భాగంగా ఆయుష్మాన్ భారత్ పేరిట మంగళవారం ఇసామియాబజార్‌లోని కమ్యూనిటిహాల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో 'హెల్త్ మేళా' కార్యక్రమం జరిగింది. ఈ మేళాలో పాల్గొన్న డాక్టర్లు, నర్సులు, టిబిపైన విస్తృతంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు బస్తీలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమికి వైద్య ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ 2025 నాటికి భారత దేశం టిబి రహిత దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఇందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. టిబి వచ్చినవారు భయపడవలసిన అవసరం లేదని, వెంటనే గుర్తించి మందులు వాడితే తగ్గిపోతుందన్నారు. పొగ తాగే వారికి, షుగర్ ఉన్నవారు, హెచ్ఐవి, క్యాన్సర్ రోగులకు, 15 రోజుల పాటు సాయంత్రం, రాత్రి జ్వరంతో బాధపడుతున్నవారు, దగ్గు తగ్గకపోవడం, బరువు తగ్గడం, అకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. దురదృష్టవశాత్తు ఎవరికైన టిబి వస్తే ఉచితంగా మందులు ఇవ్వడమే కాకుండా ఆరు నెలలపాటు ఉచితంగా పౌషికాహారం కోసం ప్రతి నెల 500 రూపాయలు ఇవ్వబడతాయని, దాతల ద్వారా స్వీకరించిన బియ్యం, నూనెలు, పప్పులు కూడా అందిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఉద్యోగులు, అశా వర్కర్లు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యతనిస్తున్నాం

**కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్**


బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని ఒకటో వార్డులో రూ.27లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజ పైపలైన్ పనులను ప్రారంభిస్తున్న కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్

నార్సింగి, మార్చి 14 ప్రభాతవార్త : మౌళిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యతనిస్తున్నామని బండ్లగూడ జాగిర్ కార్పోరేషన్ ఒకటో వార్డు కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం ఒకటో వార్డులో రూ.27.లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజి పనులను కార్పోరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తున్నానని తెలిపారు. తొలిసారి ఎన్నికల బరిలో నిలిచినా ప్రజలు నన్ను ఆశీర్వదించి, కార్పోరేటర్ అవకాశంను ఇచ్చారని పేర్కొన్నారు. ఏ ప్రజల ఓట్లతో నేను ఈ పదవిలోకి వచ్చానో ఆ ప్రజల ఇబ్బందులను పరిష్కరించడంలో శక్తివంచన లేకుండా పని చేస్తున్నానని తెలిపారు. సాధారణ బడ్జెట్ నిధులతో పాటు ప్రత్యేక నిధులను కూడా తీసుకువచ్చి ఒకటో వార్డులో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. వార్డులోని అన్ని సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ప్రణాలిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. స్థానిక ప్రజల సలహాలు, సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుంటూ ముందుకెళ్తున్నామని కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత భక్తుల నరేందర్, కాలనీల ప్రతినిధులు వినయ్, రాజేష్, కిరణ్, ప్రశాంత్‌రెడ్డి, మదన్‌రెడ్డి, శివ, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం



బేగంపేట మార్చి 14, ప్రభాతవార్త : ఇంటి నుంచి బయటకు వెళ్లిన భర్త తిరిగి ఇల్లు చేరక పోవడంతో తీవ్ర ఆందోళనకు గురైన భార్య తన భర్త ఆచూకి కోసం బేగంపేట పోలీసులను ఆశ్రయించిన ఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.మహబూబాబాద్ జిల్లా అయోధ్య గ్రామానికి చెందిన దాసరి శంకర్,చంద్రకళ దంపతులు ఉపాధి కోసం నగరానికి వలస వచ్చారు.షేక్‌పేట దర్గా,రాయదుర్గంలో నివాసం ఉంటూ ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో హౌస్ కీపింగ్ పని చేసుకుంటున్నారు. కొద్దికాలం క్రితం ఆపని ఇద్దరూ మానివేసారు. భర్త శంకర్ తీవ్రంగా మద్యానికి బానిస కావడంతో భార్య చంద్రకళ తీవ్ర ఆందోళనకు గురైంది.ఈ క్రమంలో 4వతేదీన తనతో గొడవపడి తీవ్రంగా కొట్టాడన్నారు. ఈ క్రమంలో తన సోదరి కుమారుడు బేగంపేట ప్రకాశంనగర్‌లో ఉంటుండటంతో శంకర్ భార్య చంద్రకళ భర్తతో కలిసి అక్కడకు వచ్చిందన్నారు. అయితే అన్నానగర్ రసూల్‌పురా లో వారి బంధువులు ఉన్న విషయం తెలుసుకున్న శంకర్ 6వతేదీ అక్కడికి వెళ్లాడన్నారు.ఆతరువాత తిరిగి ఇంటికి చేరకపోవడంతో తమకు తెలిసిన అన్ని ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో శంకర్ భార్య దాసరి చంద్రకళ తన భర్త ఆచూకి కోసం బేగంపేట పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేసిందన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలియజేసారు.తప్పిపోయిన వ్యక్తి వయస్సు 40సంవత్సరాలు ఉంటాడని,ఎత్తు 5.1అడుగులు,కాంప్లెక్సన్ మీడియం,తెలుగు,హిందీ,ఇంగ్లీషు మాట్లాడుతాడని,ఇంటి నుంచి బయటకు వెళ్లిన సమయంలో గ్రేకలర్ చొక్కా,బ్లూ కలర్ లోయర్ ప్యాంటు వేసుకున్నాడని,ఇతని ఆచూకి తెల్సిన వారు బేగంపేట పోలీస్‌స్టేషన్‌కు గానీ డయల్ 100కు గానీ సమాచారం ఇవ్వాలని కోరారు.

## అంగన్‌వాడీ టీచర్లకు చైర్‌పర్సన్ సన్మానం

ఘట్‌కేసర్, మార్చి 14, ప్రభాతవార్త: మతా, శిశు సంరక్షణకు అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లోని డ్వాక్రా భవనంలో జరిగిన మహిళా దినోత్సవంలో పాల్గొని అంగన్‌వాడీ టీచర్లను శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేసి తినిపించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్బిణీలు, బాలింతలకు టీచర్లు ఆరోగ్య, పౌష్టికాహారం సేవలను అందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ నస్రీన్‌సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు మంగ, ఉషారాణి, విజయలక్ష్మి, రేణుక, పద్మ, తులసీ, కల్పన, పున్నమ్మ, శారద, సునీత, విజయలక్ష్మి, పుష్ప, సుచిత్ర, శానిటేషన్ ఇంచార్జ్ యోగేశ్, మాజీ వార్డుసభ్యులు రహిముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం దోహదం

ఘట్‌కేసర్, మార్చి 14, ప్రభాతవార్త: వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం చేస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ ఆవరణలో మంగళవారం మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో జనచైతన్యసేవాసమితి సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. గత 13 సంవత్సరాలుగా ఇక్కడ ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం నిర్వహిస్తూ ప్రజల దాహార్తిని తీర్చుతున్నామని నిర్వాహకులు తెలిపారు. బస్సు ప్రయాణికులు, పాదచారులు, వాహనదారులు వేసవిలో త్రాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇక్కడ చలివేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కుశాయిగూడ సహాయ డిపో మేనేజర్ రజిత, కంట్రోలర్ అంజిరెడ్డి, కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, రాంమోహన్, జనచైతన్యసేవాసమితి కార్యదర్శి సార శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు శశిభేగం, పొన్నయ్య, రాధాకృష్ణ, నాగభూషణం, శశిధరణ్, రాజు, ఖయ్యూం, గోపాల్, కుమార్, మున్నా, సంతోష్, ఆనంద్, వీరేందర్, జగదీష్, రాజు, సుధాకర్, యాదగిరి, ఫయిమ్, సురేశ్, నరేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసీఏసీఐఐ సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

ఘట్‌కేసర్, మార్చి 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఐసిఏసిఐఐ పోస్టర్‌ను ఆవిష్కరించారు. డిసెంబర్ 22, 23 తేదీలలో అనురాగ్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం, అంతరా జ్తీయ సాంకేతిక సంస్థ స్ప్రింజిర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో 'అడ్వాన్సెస్ ఇన్ కంప్యూటేషనల్ ఇంటలిజెన్స్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ (ఐసిఏసిఐఐ–2023)' అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నారు. ఈసందర్భంగా గోడపత్రికను ఏయూ ఉపకులపతి రామచంద్రం, డీన్లు విజయ్‌కుమార్, విష్ణుమూర్తిలు ఆవిష్కరించారు. డాటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, హైఫర్ఫార్మెన్స్ కంప్యూటింట్ ఇంటర్నెట్ ఆఫ్ తింగ్స్ తదితర అంశాలపై పరిశోధకులు,అధ్యాపకులు, సైంటిస్టులు తమ ఆవిష్కరణలను ఇతర నిపుణలతో పంచుకోవడానికి, మెరుగు పరచుకోవడానికి ఈసదస్సు ఒక అద్భుతమైన వేదికగా ఉపయోగపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ ఎం.శ్రీదేవి, కో–కన్వీనర్ బాలక్రిష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## శాంతి, భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసులు

ఘట్‌కేసర్, మార్చి 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి సమక్షంలో ఆమె మహిళా కానిస్టేబుళ్లు, సిబ్బందిని శాలువాలతో సత్కరించి, చీరలు అందించి మిఠాయి తినిపించారు. శాంతి, భద్రతల సంరక్షణ, మహిళా సమస్యలపై అందిస్తున్న సేవలను అభినందించారు.

## వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు


జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడుతున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: నారాయణగూడలోని వైఎంసిఎ ప్రాంతంలో వ్యాపారస్తులకు, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హిమాయత్ నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ హామీ ఇచ్చారు. సుందరీకరణ పేరుతో అధికారులు ఇటీవల ప్లానింగ్ చేయడం జరిగిందని, అయితే కొంత మంది వ్యాపారులకు నష్టం జరిగే అవ కాశం ఉండటంతో ఈ మేరకు అధికారులతో చర్చిండం జరిగిందని, దీంతో అధికారులు ప్లానింగ్ మార్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారలు, బిజెపి నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్‌ముదిరాజ్, జక్కి తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి; కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి


దరఖాస్తు పత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి

చాంద్రాయణగుట్ట, మార్చి 14 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 5లక్షల ఆరోగ్య భద్రత ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గౌలిపురా డివిజన్ కార్పొరేటర్ ఆలె భాగ్య లక్ష్మి అన్నారు. మంగళవారం గౌలిపురా మార్కెట్‌లో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భద్రత కార్డు నమోదు కేంద్రాన్ని ఆమె డివిజన్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘుకాంత్, జె.అశోక్ కుమార్, చంద్రశేఖర్, సుమన్ కుమార్, ధీరజ్‌లాల్, వెంకటేష్, మదుసూధన్ గిరి, విక్కిశివ, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో విద్యార్థుల అభివృద్ధి కార్యక్రమం

ఘట్‌కేసర్, మార్చి 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల అభివృద్ధి కార్యక్రమం ప్రారంభించారు. స్నాప్‌చాట్, డిఏఓ, ఐఎస్‌టిఇ అనుసంధానంతో కృత్రిమ విభాగం అనుబంధ వాస్తవికత అంశ ంపై కార్యక్రమం నిర్వహించారు. విభాగాధిపతి ఎ.మల్లికార్జున్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. ఉపన్యాసకులు తనిష్క్ సత్తిరాజు హాజరై మాట్లాడుతూ పలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఆచరణాత్మకమైన స్నాప్‌చాట్ ఫిల్టర్స్‌ను వివరించారు. అనుబంధవాస్తవికత నిపుణులు యంత్రఅభ్యాసంపై ఆయన వివరించారు. కార్యక్రమం సంచాలకులు ఎం.మాధవి, విద్యార్థుల సంచాలకులు చైతన్య, వంశీకృష్ణలు పాల్గొన్నారు. 250 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా నూతన విజ్ఞానం పెంపుకు విద్యార్థుల మేధస్సు మెరుగుపరచడంపై మల్లికార్జున్‌రెడ్డి వివరించారు. స్నాప్‌చాట్ ఫిల్టర్స్ ఏలా సృష్టించాలనే దానిపై తెలిపారు.


తెలంగాణ రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖమంత్రి వేముల ప్రశాంతిరెడ్డిని కలిసి బోకె అందచేస్తున్న టిఎన్‌టిజి సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్,ప్రధాన కార్యదర్శి ఆర్.ప్రతాప్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముజీబ్‌హుస్సేనీ, జిల్లా సభ్యులు బి.శంకర్‌లతోపాటు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేందుకు కృషి


కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్‌కు డబుల్‌బెడ్‌రూమ్ నిర్మాణం కోసం వినతిపత్రం సమర్పిస్తున్న నూతన బస్తీకమిటి

అఫ్జల్‌గంజ్,మార్చి 14ప్రభాతవార్త: కుల, మతాలకు అతీతకం గా పురా నాపూల్ డివి జన్‌లో అభివృద్ధి పను లను చేపట్టడం జరు గుతుందని డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు. మంగళ వారం ఆయన స్వామివివేకనందనగర్ హరిజన అభ్యుదయ సంఘం బస్తీలో స్థానిక కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ పాదయాత్ర చేశారు.బస్తీలో ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీ రహదారులు, డ్రైనేజీ,విద్యుత్ దీపాల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.ఇటివల నూతనంగా నియామకమైన బస్తీ అధ్యక్షులు,ఎం.పి.సదానంద్, ప్రధాన కార్యదర్శి పెంజర్లశ్యామ్‌కుమార్‌లు బస్తీ ప్రజలతో కలిసి డబుల్‌బెడ్‌రూమ్ నిర్మాణం చేసేందుకుగాను ప్రభుత్వానికి సిఫారస్సు చేయాలని వినతి పత్రం అందచేశారు. అందుకు ఆయన ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌సభ్యులు అసదుద్దీన్ ఒవైసి, చార్మినార్ శాసనసభ్యులు ముంతాజ్‌ఖాన్ దృష్టి తీసుకువెళ్లి స్వామివివేక నందనగర్ హరిజన బస్తీలో డబుల్‌బెడ్‌రూమ్ నిర్మాణం కోసం కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ప్రభాకర్, పి.మహేందర్,దుర్గమ్మ,సౌజన్య పలువురు బస్తీవాసులు పాల్గొన్నారు.

## యుఎస్ఏ, కెనడా వెళ్లే విద్యార్థులకు అవకాశం

హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త: యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, కెనడా దేశాలలో ఉన్నత విద్య అభ్యసించి స్థిరపడాలనుకునే విద్యార్థుల కోసం ఈనెల 16న యూని ఎక్స్‌పర్ట్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో యూఎస్ఏ,కెనడా అడ్మిషన్స్‌డేను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆపరేషన్ హెడ్ ఉమా తెలిపారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ యుఎస్ఏ,కెనడా దేశాలకు చెందిన 25కుపైగా యూనివర్సిటీలు ఇందులో పాల్గొంటాయని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వీసా రిక్రూట్‌మెంట్, అడ్మిషన్స్, స్కాలర్‌షిప్ ఆప్షన్, లాంగర్ స్టడీ బ్యాక్ తదితర అంశాల నునేరుగా యూనివర్సిటీ ప్రతినిధులచే మాట్లాడి తెలు సుకోవచ్చన్నారు. ఈకార్యక్రమానికి ఇంటర్,డిగ్రీ, బిటెక్ చదివి విద్యార్థులందరూ హాజరుకావచ్చునని ఆమె పేర్కొన్నారు.

## విజయరామారావు మృతికి సంతాపం

సైఫాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి విజయరామారావు మృతి పట్ల లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు, తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. సిబిఐ డైరెక్టర్‌గా, రాష్ట్ర మంత్రిగా విజయరామారావు ఏనలేని సేవలు అందించారని, నమ్మిన సిద్ధాంతాల కోసం కట్టుబడి పనిచేశారని వారు కొనియాడారు.

## శంషాబాద్‌లోని ఆదానీ ఎరోస్పేస్ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**వి.ఎస్.బోస్ డిమాండ్**

సైఫాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: ఆదానీ తన అక్రమ సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికి ఆనేక అక్రమాలకు పాల్పడి డోల్ల కంపెనీలు స్థాపించి తన వ్యాపార షేర్లను అనుహ్యంగా పెంచి షేర్ మార్కెట్ దారులను, ప్రజలను మోసం చేశారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ ఆరోపించారు. బ్యాంకులను మోసం చేసి విపరీతంగా అప్పులు తీసుకుని బ్యాంకు ఖాతాదారులైన 40 కోట్ల మంది ప్రజలకు ద్రోహం చేశారని ఎల్ఐసిని కూడా మోసం చేసి ప్రజల డబ్బులను కూడా అక్రమంగా దోచుకున్నారని మండిపడ్డారు. ఆనేక అక్రమాలతోపాటు ప్రజా ద్రోహనికి పాల్పడి తన స్వార్ధ వ్యాపార ప్రయోజనాల కోసం విదేశాలలో డోల్ల కంపెనీలు పెట్టి ప్రపంచం ముందు భారతదేశం పరువు ప్రతిష్టలను మంటగలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే అదానీకి తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన ఎరోస్పేస్ స్థలాన్ని వెంటనే స్వాదీనం చేసుకుని ఆదానీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇలాంటి దేశద్రోహికి సహకరిస్తే శంషాబాద్‌లోని ఎరోస్పేస్ స్థలాన్ని అక్రమించుకునేందుకు ప్రజా ఉద్యమం ఏర్పడుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంతగా దారుణాలు జరిగినా ప్రధాని నరేంద్రమోదీ అదానీ విషయంలో నోరు మేదపకపోవడం విడ్డురంగా ఉందని వెంటనే పార్లమెంట్‌లో ఆదానీ అక్రమాలపై చర్చించి అతని వ్యవహారంపై విచారణ జరిపి నిగ్గు తెల్చాలని పార్లమెంట్ కమిటిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వి.ఎస్.బోస్ డిమాండ్ చేశారు.

## వాహన చోదకులు రోడ్డు భద్రతా సూత్రాలు పాటించాలి



వాహన చోదకులు హెల్మెట్లు ధరించి డ్రైవింగ్ చేయాలని బోయిన్‌పల్లి చౌరస్తాలో అవగాహన చేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి,జక్కుల మహేశ్వరెడ్డి

కంటోన్మెంట్,మార్చి 14 ప్రభాతవార్త: వాహన చోదకులు రోడ్డు భద్రతా సూత్రాలను తప్పని సరిగా పాటించాలని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి వాహన చోదకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి,టీఆర్ఎస్.కె.వి.అధ్యక్షులు రాంబాబు యాదవ్, మారన్న, నాగేశ్,బిఆర్ఎస్ నేత ముప్పిడి మధుకర్ పాల్గొన్నారు.

**పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హాస్పటల్ ముందుంటుంది**

పేద ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మర్రి అరుంధతి హాస్పటల్ నిరంతరం పనిచేస్తుందని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం లాల్‌బజార్‌లోని మహంకాలి దేవేవాలయం ప్రాంగణంలో ప్యారసాని లక్ష్మి నర్సయ్య చారిటబుల్ ట్రస్ట్,మర్రి అరుంధతి హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ వివిధ రోగాలతో బాధపడుతున్న పేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేపట్టేందుకు దుండిగల్‌లోని అరుంధతి హాస్పటల్ నిరంతరం పనిచేస్తుందన్నారు. లక్షలాది రూపాయలు ప్రైవేట్ ఆసుపత్రులలో వెచ్చించకుండా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న అరుంధతి హాస్పటల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్, భాగ్యశ్రీ, బిఆర్ఎస్ నేతలు పెద్దాల నరి ్సంహ్మా,ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 200 మంది రోగులకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## మీరాలం వాటర్ ఫిల్టర్ బెడ్‌లో పడి కార్మికుడు మృతి


కార్మికుడు బాబూరావు మృత దేహం కోసం వెతుకుతున్న అగ్ని మాపక సిబ్బంది

చార్మినార్, మార్చి 14 ప్రభాతవార్త : హైదరాబాద పాతబస్తీ మీరాలం వాటర్ ఫిల్టర్ బెడ్‌లో ప్రమాదవశాత్తు జారిపడి ఫిల్టర్ వాటర్ కార్మికుడు మృతి చెందిన సంఘటన మంగళవారం కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.కాలాఫత్తర్ ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య కథనం ప్రకారం.. జియాగూడ ప్రాంతానికి చెందిన అన్నెల బాబూరావు గత పది సంవత్సరాలు నుంచి మీరాలం వాటర్ ఫిల్టర్ బెడ్‌లో ఫిల్టర్ వాటర్ కార్మికుడిగా పని చేస్తున్నాడు.మంగళవారం మధ్యాహ్నం బాబూరావు వాటర్ ఫిల్టర్ బెడ్ వద్ద చేతులు కడుగుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు అదపు తప్పి వాటర్ ఫిల్టర్ బెడ్‌లో పడి మృతి చెందాదు.ఇది గమనించిన తోటి కార్మికుడు రమేష్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వాటర్ ఫిల్టర్ వద్దకు చేరుకుని అగ్ని మాపక సిబ్బందిని రప్పించి బాబూరావు మృత దేహం కోసం వెతుకుతున్నారు. వాటర్ ఫిల్టర్ బెడ్ చాలా లోతుగా ఉన్నందున మంగళవారం రాత్రి వరకు బాబూరావు మృత దేహాన్ని బయటకు తీయలేక పోయారు.ఈ కేసును కాలాఫత్తర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అంగన్‌వాడీ టీచర్ల సేవలు మరువలేనివి: ఎంపిపి

ఘట్‌కేసర్, మార్చి 14, ప్రభాతవార్త: గ్రామాల్లో మతా, శిశువుల ఆరోగ్య పరిరక్షణకు అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు మరువలేనివని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్‌ఫంక్షన్‌హాలులో మంగళవారం వైఎస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు సన్మానం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మండలంలో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్ల సేవలను గుర్తించి వారిని శాలువా, పోటోజ్ఞాపికలతో సన్మానించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో శిశువు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యానికి, పౌష్టికాహారం అందించడంలో టీచర్లు అందిస్తున్న కృషి అభినందనీయమన్నారు. అంగన్‌వాడీ టీచర్లపై 20 మంది పిల్లల బాధ్యత ఉంటుందని తల్లి కన్న గొప్ప సేవ వారు చేస్తున్నారని అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య మరింతగా పెంచాలన్నారు. ఈకార్యక్రమంలో సీడీపీఓ స్వాతి, అవుషాపూర్ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.


**వార్త CLASSIFIEDS** (VAARTHA CLASSIFIEDS)

**LOSS OF PASSPORT**

★ I, SHAIKH MOHAMMEDJAFARMOHAMMED ABDULRAHMAN S/o. MOHAMMED ABDUL RAHMAN SHAIKH R/o. H.No.3-1-139/47/EP Vivekananda Nagar, Mallapur, Medchal-Malkajgiri Dt. I have Lost my handbag while shifting my house from Vidayanagar to Mallapur. I Lost my Passport No.L6475717. If anyone found Plz Cont: 7893967101.

**CHANGE OF NAME**

★ I, NILOUFER BANU, R/o, 18-1-417/3/9, Phool Bagh, Bandlaguda, Chandrayangutta, Hyd-05, changed name as NILOFER BANU W/o. MOHAMMED GHOUSE UDDIN.

**CHANGE OF NAME**

★ I, SAJADA BEE R/o. H.No. 18-12-418/H/23, Hafeez Baba Nagar, Chandrayangutta, Bandlaguda, Hyd. TS. Changed My Name as "ZAHEDA BEGUM" W/o. MOHAMMED ZAMEER.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
టెండర్ ప్రకటన

నిట్ నెం. కొటేషన్ ప్రకటన నెం. 03/EE(PDNZ)/GHMC/2022-23/ తేదీ: 14.03.2023. పనిపేరు. (ఎ) అన్ని విభాగాలతో సక్రమ పెయింటింగ్ కలిగి క్యాస్ట్ స్టీల్ అసెంబ్లీలు/ఫ్యాబ్రికేట్ స్ట్రక్చరల్ స్టీల్ అసెంబ్లీలతో కలిపి మేటింగ్ స్టెయిన్‌లెస్ స్టీల్ స్లైడింగ్ సర్ఫేస్‌ల PTFE ప్యాడ్‌ల ఏర్పాటు, డిస్క్ సపోర్ట్‌ఉన్న ఒక మెటల్ పిస్టన్ కలిగి వున్న (పాట్ టైప్ బేరింగ్ అసెంబ్లీ) బేరింగ్. (బి) స్ట్రిప్‌సీల్ విస్తరణ జాయింట్. (సి) క్లాజ్ 3102.8 ప్రకారం సింథటిక్ జియో గ్రిడ్‌లు మరియు ఆమోదించబడిన డిజైన్ మరియు స్పెసిఫికేషన్‌లు. (డి) మోడ్యులర్ స్ట్రిప్ సీల్ విస్తరణ జాయింట్. బిడ్ స్వీకరణ చివరి తేదీ, సమయం: ప్రారంభ తేదీ: 15.03.2023 ఉ.11.00గం. చివరి తేదీ: 18.03.2023 సా.5.00గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: EE, PD-NZ, GHMC, సెల్ నెం. 9121240341. గమనిక: కొటేషనుల దాఖలుకు వివరమైన నిర్దిష్ట సూచనలు, నిబంధనలను వెబ్‌సైట్ www.ghmc.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. తదుపరి సమాచారానికి AEE 7331189758 సంప్రదించండి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తరపున, PD-NZ, GHMC.

DIPR.No.13268-PP/CL/Advt/1/2022-23 తేదీ: 14.03.2023

**IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY**
**I.A. No. 650 of 2022 IN O.S. No. 193 of 2017**

Between:
**T. Aishwarya Reddy** ...Petitioner/Plaintiff
AND
**Mohd. Abdulla and others** ...Respondents/Defendants

**NOTICE**

To,
1. **Qhizer Bin Abubakar** S/o Late Abubakar Bin Mohammad, aged about 31 years, Occ: Business, R/o Plot No.10, Aditya Fort View, Puppalguda, Manikonda, Cyberabad.
2. **Pochamma @ Laxmi** W/o Ramulu, aged about 48 years, Occ: Household, R/o H.No.6-1-4896/A/40, Mahabharath Nagar, Khairatabad, Hyderabad.
3. **Salamma @ Saritha** W/o Sudarshan, aged about 45 years, Occ: Household, R/o H.No.1-2-48/1/81, Domalguda, Himayath Nagar, Hyderabad.
4. **P. Raju** S/o the Late Jangaiah, aged about 41 years, Occ: Pvt. Employee, R/o H.No.6-1-507/9/15, Indira Nagar, Khairatabad, Hyderabad.
5. **P. Mallesh** S/o the Late Jangaiah, aged about 40 years, Occ: Pvt Employee, R/o H.No.2-291, Jayaram Nagar, Quthbullapur, Hyderabad.
6. **P. Laxmamma** W/o the Late Jangaiah, aged about 62 years, Occ: Household, R/o H.No.6-1-507, Qr.No.44 FF, Mahabharath Nagar, Khairatabad, Hyderabad.

...Respondents/Defendant Nos.2, 3 & 5 to 8

Whereas, the Petitioner/Plaintiff filed the I.A.No.650 of 2022, in O.S.No.193 of 2017 for amendment of plaint on the file of the Hon'ble III Addl. District Judge at Sangareddy against you and others and the said I.A. is now stands posted on 16.03.2023 for your appearance.
Hence, you are hereby informed to appear before the Hon'ble III Addl. District Judge at Sangareddy on 16.03.2023 at 10.30 a.m. either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

(By Order of the Court)
Sd/- BALRAM GORA
C. NARSING RAJ Advocats
4-8-122/B, Beside I.B. Manjeera Nagar, Sangareddy-502001, Sangareddy District
Cell: 9440451769

**IN THE COURT OF THE HON'BLE IIIrd JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT :: AT HYDERABAD**

**O. S. No: 2119 / 2019**

Between:
State Bank of India, ...Plaintiff
And
**A L Kalyan,** ...Defendant
To, A L Kalyan, aged major, Occ: Business, R/o. H.No.2-24, Flat No. 102, Sri Sai Residency, Vani Nagar,1st Street, Malkajgiri, Hyderabad-500047. ...Defendant.

**NOTICE**

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on **15.03.2023.** Hence your are hereby directed to appear before the said court on **15.03.2023 at 10.30 AM** personally or through an advocate failing which the matter will be heard in your absence.

//By order of the Court //
**B. Sriram Kartik, S Kishore,** Advocates,
Plot No.22, Sri Sai Nagar Colony, Road No.4, GSI Post, Hyderabad-500 068.

**IN THE COURT OF THE HON'BLE IIIrd JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT :: AT HYDERABAD**

**O. S. No: 1018 / 2020**

Between:
State Bank of India, ...Plaintiff
And
**M Srikanth,** ...Defendant
To, M Srikanth S/o. M Sai Prabhakar Rao, Aged 34 years, Occ: Employee, R/o. Flat No. 102, Kondaverdu Enclave , Road No.1, Kaushalya Colony, Bachupally Hyderabad 500090. ...Defendant.

**NOTICE**

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on **15.03.2023.** Hence your are hereby directed to appear before the said court on **15.03.2023 at 10.30AM** personally or through an advocate failing which the matter will be heard in your absence.

//By order of the Court //
**B. Sriram Kartik, S Kishore,** Advocates,
Plot No.22, Sri Sai Nagar Colony, Road No.4, GSI Post, Hyderabad-500 068.

**IN THE COURT OF THE HON'BLE IIISENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT SEC'BAD**
**O.S.No. 43 of 2023**

BETWEEN:
**N. VIJAYALAKSHMI & others** ...Plaintiffs
AND
**The Thahsildar, Thirumalgiri Mandal & All concerned** ...Defendants

Please take notice that the Plaintiffs have filed a suit in O.S.No.43 of 2023 before the Hon'ble III Senior Civil Judge, City Civil Court at Secunderabad, seeking declaration to declare the Plaintiffs as legal heirs of Late Hamsala Swamy Pyari and HamsalaAnjaneya Prasad Rao who are Uncle and Aunt of the Plaintiffs. The Late HamsalaAnjaneya Prasad Rao has executed a WILL deed dated 23.12.2014 bequeathing the suit schedule property i.e., All that Residential Flat bearing No. 76/2, admeasuring 1500 Sft., in the 1st floor along with Car parking on the stilt floor and the undivided share of land an extent of 123 Sq.yards in Sy. No. 46, 48, 55/1, 54/1, 52/1 and 59/1, situated at Indrapuri Railway Colony, in the layout of Railway Employee Co-operative House Building Society, West Marredpally, Secunderabad, Cantonment, Village and bounded by North: 30' Wide Road, South: Neighbor's Land, East: Plot No.75, West: Neighbor's Land in favour of the Plaintiffs. The said Hamsala Anjaneya Prasad Rao passed away on 01.03.2019. The above suit stands posted to 12.06.2023 for appearance of all concerned. If any person/s have any objection or interest over the said claim of the Plaintiffs, should appear before the Hon'ble Court on the next date of hearing i.e., 12.06.2023 at 10.30 AM either in person or through counsel, failing which the matter will be decided in your absence as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
**M. JAYA KUMAR ADVOCATE**
H.No.1-2-24, Amrutha Avenue, Road No. 2, BandlagudaJagir, Gandipet Mandal, R.R. District, Hyderabad - 500086

# మాసబ్ చెరువును కాపాడకపోతే అధికారులు ప్రజా ప్రతినిధులపై చట్టపర చర్యలు తీసుకుంటాం

## మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్



మాసాబ్ చెరువును పరిశీలిస్తున్న బూర నర్సయ్య తదితరులు

**తుర్కయంజాల్, మార్చి 14 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తుల్లా నరసింహగౌడ్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్‌లోని మాసాబ్ చెరువును మాజీ భువనగిరి పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్యగౌడ్, బిజెపి కౌన్సిలర్లతో నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ 506 ఎకరాలగాను 320 ఎకరాలకు కుదించాలని ప్రయత్నిస్తున్న కబ్జాదారుల చెరనుండి చెరువును కాపాడడంకోసం బిజెపి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, కబ్జాదారులు చెరువులో మట్టి నింపి చెరువును పూడ్చారని ఆ మట్టిని తొలగించే కార్యక్రమం వెంటనే చేపట్టాలని లేఇ పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని బూర నర్సయ్యగౌడ్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు. మాసబ్‌చెరువు సర్వే చేసి వెంటనే హద్దులను ఏర్పాటు చేయాలని అదేవిధంగా మాసబ్ చెరువు కబ్జాదారులకు సహకరించిన వారందరినీ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరైనా వదలిపెట్టకుండా చట్టపర చర్యలు తీసుకోవాలని అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, వనపర్తి ఇంచార్జి బోసుపల్లి ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, కొత్త అశోక్‌గౌడ్, పోరెడ్డి అర్జున్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ ఎన్ను యాదగిరిరెడ్డి, నోముల దయానంద్‌గౌడ్, జిల్లా ఎస్సిమోర్చా అధ్యక్షుడు బచ్చిగళ్ల రమేష్,కొత్త రామ్‌రెడ్డి, కొంద్రు పురుషోత్తం, అర్జున్ గౌడ్, జక్క రవిందర్‌రెడ్డి, కడారి శ్రీలత అనిల్, శ్రీనివాస్ నాయక్, కుమార్, మల్లెల ప్రేమ్ సాయి, మల్లెల దేవేందర్, తూళ్ళ వసంత, మైలారం బాబు, ఎలిమినేటి నర్సింహారెడ్డి, విశాల్‌గౌడ్, మండల మున్సిపాలిటీ అధ్యక్షులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయంశక్తితో రాణించాలి : జోనల్ కమిషనర్



మహిళా దినోత్సవం క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న జెడ్‌సి పంకజ, డిసి అరుణకుమారి తదితరులు

**ఉప్పల్, మార్చి 14 ప్రభాతవార్త :** మహిళలు అర్థికంగా, సామాజికంగా రాణించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ పంకజ సూచించారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ సర్కిల్ డిసి అరుణకుమారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ స్టేడియంలో జోనల్ పరిధిలోని ఐదు సర్కిల్ పరిధిలోని మహిళా సంఘాలు,ఉద్యోగులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ పంకజ మాట్లాడుతూ మహిళలు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, స్వయంశక్తితో రాణించాలని సూచించారు. మహిళలు తలుచుకుంటూ సాధించలేనిది అంటే ఉండదని, ఐక్యమత్యంతో పనిచేసి ప్రభుత్వానికి పేరు తీసుకుని రావాలని సూచించారు. డిసి అరుణకుమారి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 9వ తేది నుంచి 15వ తేది వరకు మహిళలకు వివిధ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రన్నింగ్‌రేస్, షటిల్, బ్యాడ్‌మెంటన్, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ ఛైర్స్ తదితర క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి శైలజ, ప్రాజెక్ట్ అధికారి రమాదేవి, డిఇ చందన, శానిటరీ సూపర్‌వైజర్ కె.సుదర్శన్, రాజేశ్వర్‌రెడ్డి, టిపిఎస్ మౌనిక, పలువురు స్వయం సహాయ సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి : రజిత పరమేశ్వర్‌రెడ్డి



లక్ష్మినారాయణకాలనీలో మురుగునీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 14 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ బస్టాండ్, లక్ష్మినారాయణ కాలనీలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో బస్టాండ్ వెనుకాల సిసి రోడ్డు పనులు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా లక్ష్మినారాయణకాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే పనులు చేపట్టి కొత్త రోడ్డు వేయాలని కోరారు. పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినారాయణ కాలనీ అధ్యక్షుడు లుకాస్, డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, లింగంపల్లి రామకృష్ణ, రఘునాథ్‌రెడ్డి, చంద్రయ్య, సల్ల ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణ, కంచర్ల శ్రీను, బాకారం అరుణ్, రాంప్రసాద్, నాగేశ్వర్‌రావు, బ్రహ్మాచారి, నరసింహ్, విజయ్, జోగారావు, శ్రీశైలంరెడ్డి, మైసయ్య, శిరీష, వీణ, నరసింహ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు త్వరగా పరిష్కరించాలి : కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్



సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, మార్చి 14 ప్రభాతవార్త :** మంచినీటిలో మురుగునీరు కలవకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ సూచించారు. మోహన్‌నగర్ బస్తీలో మురుగునీరు మంచినీటిలో కలుస్తుండడంతో మంచినీరు కలుషితమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లగా బస్తీలోపర్యటించి సమస్యను జలమండలి అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో జిఎం బలరాం, డీజీఎం శ్రీనివాస్ డ్రైనేజ్ కలుషితాన్ని కనుగొనే అత్యాధునిక టెక్నాలజీతో కూడిన కెమెరా పరికరంతో పరిశీలన జరిపారు. మిషన్ ద్వారా సమస్యను కనుగొన్న అధికారులు 2రోజుల్లో ఎలాంటి కలుషితం లేకుండా పైపులను మార్చేస్తామని తెలిపారు. వీలైనంత తొందరగా పనులు పూర్తి చేసి కాలనీ వాళ్లకు ఇబ్బందులు లేకుండా చూడాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది రామకృష్ణారెడ్డి, ఆరిఫ్, దయాకర్, సత్యనారాయణ నాయకులు ఉపేందర్‌సింగ్, కొత్త తిరుమల, సైదుల్ పాల్గొన్నారు.

# జల్‌పల్లి మున్సిపల్ కార్మికులు ఎఐటియుసిలో చేరిక



ఎఐటియుసిలో చేరిన జల్‌పల్లి కార్మికులు

**సరూర్‌నగర్, మార్చి 14 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలంలోని జల్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన పలువురు కార్మికులు మంగళవారం ఎఐటియుసిలో చేరారు. రంగారెడ్డి జిల్లా ఎఐటియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జల్‌పల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ఎఐటియుసిలో చేరారు. అనంతరం జల్‌పల్లి మున్సిపాలిటీ ఎఐటియుసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ మేరకు అధ్యక్షునిగా డి.గణేష్,ఉపాధ్యక్షులుగా బాలకృష్ణ, అరుణ, దానమ్మ, ప్రధాన కార్యదర్శిగా కాల్వ శంకర్, సహాయ కార్యదర్శులుగా నరేందర్, ప్రవీణ్, శాంతమ్మ, లలిత, కోశాధికారిగా కిరణ్, సభ్యులుగా చంద్రయ్య, ప్రేమ్‌కుమార్, రమేష్, భూదేవి, సంధ్య, లక్ష్మమ్మ, హేమలతలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# గడ్డి అన్నారం చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న హరిగౌడ్, ప్రసాద్

**సైదాబాద్, మార్చి 14 ప్రభాతవార్త:** గడ్డి అన్నారం చౌరస్తాలో బిజెపి ఓబిసి మోర్చా మీడియా అధికార ప్రతినిధి లింగాల హరిగౌడ్‌ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. భాగ్యనగర్ జిల్లా ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడు ప్రసాద్ బప్పుతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం హరిగౌడ్ మాట్లాడుతూ చలివేంద్రాలు రోడ్డుపై ప్రయాణించేవారి దాహార్తిని తీర్చడానికి తోడ్పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా కార్యదర్శి లక్ష్మారెడ్డి, పటాలే నవీన్ కుమార్, లింగాల చంద్రకాంత్ గౌడ్, ఓబిసి మోర్చా మలక్‌పేట డివిజన్ అధ్యక్షుడు రాజీవ్, శశిరాజ్, హనమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15 నుండి ధరణి అదాలత్ : చెకొలేకార్ శ్రీనివాస్



గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న చెకొలేకార్

**మలక్‌పేట, మార్చి 14 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో ఈ నెల 15వ తేదీనుండి ధరణి అదాలత్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. నగరంలోని గాంధీభవన్‌లో జరిగిన ధరణి కార్యక్రమం, భూరక్ష శిక్షణ కార్యక్రమానికి మలక్‌పేటనుండి ఆయన తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణిలో ప్రజలు, రైతులు అందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

# డివిజన్ ప్రజల సంక్షేమానికి కృషి : కార్పొరేటర్ మినాజుద్దీన్



ప్యాచ్ వర్క్ పనులను పరిశీలిస్తున్న మినాజుద్దీన్

**మలక్‌పేట, మార్చి 14 ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామని అక్బర్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ మినాజుద్దీన్ పేర్కొన్నారు. డివిజన్‌లోని అక్బర్‌బాగ్ అర్మాన్ టవర్ వద్ద జరుగుతున్న సిసి రోడ్డు ప్యాచ్‌వర్క్ నిర్మాణ పనులను సంబంధిత జిహెచ్‌ఎంసి సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో ఇప్పటివరకు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, త్వర లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. నిత్యం డివిజన్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

# హక్కుల సాధన కోసం మహిళలు రాజకీయాల్లోకి రావాలి : రాంరెడ్డి



సమావేశంలో ప్రసంగిస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి

**సైదాబాద్, మార్చి 14 ప్రభాతవార్త:** హక్కుల సాధన కోసం మహిళలు రాజకీయాల్లోకిరావాలని ఎల్‌బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళలు మరింత చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. మహిళా సాధికారతతోనే సమానత్వం సాధ్యమవుతుందన్నారు. మహిళల పట్ల బిఆర్‌ఎస్ ప్రభుత్వం వివక్షను ప్రదర్శిస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను సరఫరా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్ రెడ్డి అనురాధ, మాధవి, ఉదయ్‌శ్రీరెడ్డి, శ్రీలతరెడ్డి, అప్పమ్మ, రాంరెడ్డి, కొట్టం మధుసూదన్‌రెడ్డి, మాదవరెడ్డి, సంధ్యారెడ్డి, లిక్కి శ్రీనివాస్‌రెడ్డి, పుష్పలతారెడ్డి, చందనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డుతో ఎంతో మేలు : కౌన్సిలర్ విద్యావతి



హెల్త్‌కార్డు నమోదు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్

**హయత్‌నగర్, మార్చి 14 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలోని 4వ వార్డు శాంతినగర్‌లో ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డు నమోదు ప్రక్రియను స్థానిక కౌన్సిలర్ వద్దేపల్లి విద్యావతి విజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యంతో పాటు భీమాపై సైతం అవగాహన పెంచుకోవాలన్నారు. తద్వారా ఏదేని అనుకోని ఆపదలో మితిమీరిన వైద్య ఖర్చుల నుంచి తమను తాము కాపాడుకోవచ్చని సూచించారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుతో ఎంతో ఉపయోగమన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రజారోగ్యంపై శ్రద్ధ చూపుతోందన్నారు.

# మృతుల కుటుంబానికి పరమేశ్వర్‌రెడ్డి పరామర్శ



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నేత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 14 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిలుకానగర్ డివిజన్‌కు చెందిన పెద్ది రమేష్, పెద్ది అభిషేక్ కుటుంబ సభ్యులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి జిల్లా వంగపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చిలుకానగర్‌కు చెందిన తండ్రి, కొడుకు మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబానికి చేయూత అందిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కొంపల్లి బాలరాజు, కార్యదర్శి నల్లవెల్లి మహేందర్, సత్యం, దుండుగుల శంకర్, కుమార్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహుభాషా కోవిదుడు బూర్గుల: ఉప్పల



బిఆర్‌ఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చైర్మన్ ఉప్పల

**ఎల్.బి.నగర్, మార్చి 14 ప్రభాతవార్త :** మహమహులైన పెద్దలను స్మరించుకుంటే చరిత్రను స్మరించుకున్నట్టే అని రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. ఆకృతి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు 125వ జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గుప్తా పాల్గొని బూర్గుల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప్పల మాట్లాడుతూ నిజాం పాలన నుంచి విముక్తి కలిగాక హైదరాబాద్ రాష్ట్రానికి తొలిముఖ్యమంత్రిగా పనిచేసి ఎన్నో అద్భుత సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. బూర్గుల బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త అమ్మంగి వేణుగోపాల్, ఆకృతి సుధాకర్, నటుడు బుర్రా మోహనకృష్ణ, జ్యోతి పాల్గొన్నారు.

# కార్మికులకు భీమా కార్డుల పంపిణీ



ప్రమాద భీమా కార్డులు అందజేస్తున్న బొడ్డుపల్లి కృష్ణ

**ఎల్.బి.నగర్, మార్చి 14 ప్రభాతవార్త :** నాగోల్ ఎస్‌ఏ డాంగే భవన్‌లోని సిపిఐ అనుబంధ ప్రజాసంఘాల కార్యాలయంలో అసంఘటితరంగ భవన నిర్మాణ కార్మికులకు రూ.5లక్షల ప్రమాదబీమా గుర్తింపు కార్డులను అందజేశారు. రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ ద్వార జారి చేసిన కార్డులు ఉప్పల్ మండలం కొత్తపేట, నాగోల్ డివిజన్ల బాధ్యులు బొడ్డుపల్లి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై 30మంది లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. భవన నిర్మాణ కార్మిక సంగం ఉప్పల్ మండల కమిటి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మల్లేష్, సి.లలిత, బ.రాములు, సురేష్, నర్సింహా పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ పాలనలో మహిళలకు ప్రోత్సాహం : తీగల అనితారెడ్డి




సమావేశంలో ప్రసంగిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ అనితారెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 14 ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ పాలనలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరుగుతున్నదని రంగారెడ్డి జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మీర్‌పేట్ మేడిబౌలిలోనున్న టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం మహిళాదినోత్సవ వారోత్సవాల ముగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీ,టికెఆర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మహిళా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బుడగం హరితారెడ్డి, ఎస్.కృష్ణకుమారి, టికెఆర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మాధవరావు, మహిళలు పాల్గొన్నారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా మహిళలను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

# మల్కాజిగిరి నియోజక వర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్ర



సమస్యను తెలుసుకుంటున్న నందికంటి శ్రీధర్

**నేరేడ్‌మెట్, మార్చి 14 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని మౌలాలి డివిజన్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ ఆయన ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరిస్తుందన్నారు. ఎక్కడ చూసినా స్థానిక సమస్యలే కనిపిస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉమామహేశ్వరి యాదవ్, వి.శ్రీనివాస్‌గౌడ్, గుత్తి రామచందర్, సంతోష్ ముదిరాజ్,సానాది శంకర్, మహేందర్‌గౌడ్, హమీద్ భాయ్, అరుణ్‌కుమార్, కిరణ్, హైదర్, రైముద్దీన్, సత్యనారాయణ, శ్యామ్, అలీ, జాన్, మదర్ సలీం, బాకర్, రవి, జయరాం గౌడ్, చక్రం శ్రీను, ముక్తర్, మజీద్, చంద్రకళ, భాగ్యరాణి, అన్నమయ్య, ఆషారాణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎం వ్యాను ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహిళ మృతి



ప్రమాద స్థలంలో సమ్మక్క మృతదేహం

**హయత్‌నగర్, మార్చి 14 ప్రభాతవార్త:** డీసీఎం వ్యాను ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహిళ మృతిచెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... నాగోల్ జైపురి కాలనీకి చెందిన సోమయ్య, అతని భార్య శ్యామల సమ్మక్కలు మంగళవారం ఉదయం 11.45 గంటలకు కాలనీ నుంచి హయత్ నగర్‌లోని వీరన్నగుట్టకు టీవీఎస్ ఎక్స్ఎల్‌పై వస్తున్నారు. పాపయ్యగూడ చౌరస్తా సమీపంలో వీరి వాహనాన్ని డీసీఎం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టీవీఎస్ ఎక్స్ఎల్ పై నుంచి ఇద్దరు కిందపడ్డారు. డీసీఎం వ్యాను టైరు సమ్మక్క తలపై నుంచి వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందగా... గాయాలపాలైన సోమయ్యను స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మనస్థాపానికి గురై ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



ఉరివేసుకుని మృతిచెందిన గణేష్

**హయత్‌నగర్, మార్చి 14 ప్రభాతవార్త:** ప్రేమించిన యువతి మరో వ్యక్తిని వివాహం చేసుకోవడంతో మనస్థాపానికి గురైన యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథన ప్రకారం వివరాలు... మునుగనూర్ గ్రామం వినాయక్‌నగర్ కాలనీ,వడ్డెరబస్తీకి చెందిన పందిగోట్ల అనంతమ్మ కుమారుడు గణేష్(23)డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. ఏడాది కాలంగా అతను ఒక యువతిని ప్రేమిస్తున్నాడు. కాలనీ ఇటీవల ఆ యువతి మరో వ్యక్తిని వివాహం చేసుకుని గణేష్‌కు పెళ్లి ఫోటోలను పంపించింది. దీంతో మూడు రోజులుగా మానసిక వేదనతో మనస్థాపానికి గురైన అతను ఈనెల 13న రాత్రి 7 గంటల సమయంలో స్నేహితుడి ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి రాత్రి 10 గంటలయినా తిరిగి రాలేదు. ఫోన్ కూడా స్విచ్ఛాప్ వచ్చింది. డ్యూటీకి పోయిఉంటాడని కుటుంబ సభ్యులు భావించారు.మంగళవారం ఉదయం వారి ఇంటి వెనుక పరిసరాలలో వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయాడని తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెళ్లి చూసి అతన్ని గణేష్‌గా గుర్తించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# షాదిముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలు పేదలకు మేలు : బలాల



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, మార్చి 14 ప్రభాతవార్త :** షాదిముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలు నిరుపేదలకు ఎంతో మేలు చేకూరుతుందని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. నియోజకవర్గంలోని చార్మినార్, సైదాబాద్, అంబర్‌పేట మండల పరిధిలోని సుమారు 30 మంది లబ్దిదారులకు షాదిముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాదిముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలు మహిళలకు అండగా ఉంటాయన్నారు. మహిళలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారుల శ్రీకాంత్, హరిబాబు, సాయికిరణ్, మహ్మద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్లో పెరిగిన చైతన్యం: మీర్‌పేట్ మేయర్ దుర్గదీప్‌లాల్



బహుమతులు ప్రదానం చేస్తున్న మేయర్ దుర్గ దీప్‌లాల్

**సరూర్‌నగర్,మార్చి 14 ప్రభాతవార్త:** నేటిమహిళల్లో చైతన్యం పెరిగిందనీ తద్వారా అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ముదావత్ దుర్గదీప్‌లాల్ చౌహాన్ అన్నారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లో మంగళవారం కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవాల ముగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా మీర్‌పేట్ పాత గ్రామం చారిత్రక బురుజు నుండి కార్పొరేషన్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో మేనేజర్ నూకల వెంకట్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆటల పోటీలు, ముగ్గులపోటీల విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వార్డు మెంబర్ నుండి రాష్ట్రపతివరకు మహిళలు పదవుల్లోఉండడం మహిళాలోకానికి గర్వకారణమని అన్నారు. అంతే కాకుండా కృషి పట్టుదల ఉంటే మహిళలు సాధించలేనిది ఏదీ లేదంటూ నిరూపిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కీసర గోవర్ధన్‌రెడ్డి, అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్, తీగల మాధవి సాయినాథ్‌రెడ్డి, ధరంకార్ జ్యోతి కిశోర్, ఇంద్రావత్ రవినాయక్, సిద్దాల పద్మ అంజయ్య, గజ్జెల రాంచందర్, ఎం.భీంరాజ్, కరుణానిధి, కొంద్రు గౌరి శంకర్, కో-ఆప్షన్ సభ్యుడు ఎం.ఎ.రజాక్, ఆర్ఓ అంజన్‌రెడ్డితో పాటు సానిటరీ ఇన్స్‌పెక్టర్, విఆర్ఓలు, పారిశుధ్య సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు, ఆర్‌పిలు, వివిధ విభాగాల మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాసోజు మహేష్ కుటుంబానికి రాఘవేందర్‌రెడ్డి పరామర్శ



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 14 ప్రభాతవార్త:** ఆకస్మిక మృతి చెందిన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడ తిరుమల నగర్ ఫేజ్-2కి చెందిన కాసోజు మహేష్ కుటుంబాన్ని మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి పరామర్శించారు. మృతుడి నివాసానికి వచ్చిన ఆయన మహేష్ భౌతిక కాయానికి నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన కొంత ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటామని తెలిపారు.

# చిలుకానగర్‌లో ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమానికి స్పందన



చిలుకానగర్‌లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న కందికంటి అశోక్‌గౌడ్, పబ్బతి శేఖర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 14 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుకానగర్ డివిజన్‌లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. డివిజన్ అధ్యక్షుడు పబ్బతి శేఖర్‌రెడ్డి, డివిజన్ కార్యదర్శి డా.అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టిడిపి పార్లమెంట్ ఇంచార్జి కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. టిడిపి హయాంలోనే ఉప్పల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి డివిజన్ అధ్యక్షులు తిక్క ప్రకాష్, రాములు యాదవ్, కె.గిరిబాబు, శ్రీరామ్ మల్లేష్, గుడిసెల మల్లేష్, దండగుల స్వామి, మౌలాలి, ఉమా, ఊర్మిళ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.